

మాస్టర్ ఎం.బి.యస్. గారి ఆశీస్సులతో ....

# కృతజ్ఞతలు

యోగ మిత్రులందరకు కృతజ్ఞతలు. గత 30 సం॥ల నుండి మన యోగ సమాచార పత్రికను మీ అందరి సహాయ సహకారములతో నడుపుట జరుగుచున్నది. కానీ వయోభారముతో నా శరీరము గత రెండు సంవత్సరముల నుండి సహకరించక పోయినను అతి కష్టము మీద ఇప్పటివరకు నడుపుట జరిగినది. ఇక మీదట జర్నలు నడుపుట భారమనిపించి మన యోగమిత్రుడు చిరంజీవి జానపాటి నారాయణమూర్తి కి ఈ బాధ్యతలు అప్పచెప్పతలచితిని. అతనికి నా సలహా సహాయములు అందించగలవాడను. ఇకమీదట ఈ జర్నలు పిడుగురాళ్ళ యోగా స్కూలు పబ్లికేషన్స్ ద్వారా విడుదల అగును. సభ్యులందరు నాకు అందించినట్లు గనే చి॥ నారాయణమూర్తి కి సహకరించి ప్రోత్సహించవలసినది.

ఇట్లు
పి.యస్.ఆర్. శర్మ
ది.31.12.2011.

---

శ్రీ పి.యస్.ఆర్. శర్మ గారి లాంటి అనుభవజ్ఞులు నామీద గల నమ్మకముతో నాకు ఈ పత్రికను నడుపుబాధ్యతలు అప్పగించినందులకు కృతజ్ఞుడను. ఈ బాధ్యత చాలకష్టతరమైనది. మన యోగములో చెప్పబడిన లిటరేచర్ అంతా నిఘూడమయిన జ్ఞానసంపద. దానిని సభ్యులకు అందచేయుట సులభసాధ్యముకాదు. అయినప్పటికి వివిధ కేంద్రముల లోని సాధక మిత్రుల సహకారముతోను, పిడుగురాళ్ళ యోగా స్కూలు సాధకమిత్రులు సర్వశ్రీ ఎ.ఎ. రామశర్మ, డి.శ్రీనివాస్, యం. వెంకటేశ్వర్లు V.N. Achari, తదితరుల ప్రోత్సాహముతోను, ఈ బాధ్యతను స్వీకరించితిని. ఈ బాధ్యతను నిర్విఘ్నముగ నిర్వర్తించుటకు మాస్టరుగారి కరుణ, సీనియర్ సాధకుల ఆశీర్వాదము, యోగమిత్రులందరి సహకారము అవసరము. అందువలన ప్రతియోగసాధకుడు తను సభ్యుడుగా చేరి తనతో బాటు కొందరిని చేర్పించి ఈ యోగజర్నలు నిరాటంకముగా నడుచువిధముగ సహకరించవలసినదిగా కోరుచున్నాను.

ఇట్లు
మీ యోగమిత్రుడు
జానపాటి నారాయణమూర్తి
పిడుగురాళ్ళ యోగా స్కూలు
పిడుగురాళ్ళ - 522 413



01&02/2012

January
February } 2012

# MASTER C.V.V.

## B.R.T.R. YOGA SAMACHARAM

(For Yoga Members only)

Editorial guides (1) Sri.P.S.R. Sarma,
(2) Sri Raja Sekharuni Krishna Murthy
Editor : **Janapati. Narayana Murthy**

**CONTENTS**

(1) Process-Preview-M.N. గారి తెలుగు ప్రాక్టీసు నామము -
(2) First Origin -
(3) M.T.A. Lettersa (తెలుగులో) -
(4) Utility Article – యోగా చిత్తవృత్తి నిరోధ -
(5) Symbols – Explanation – Point (బిందువు) -
(6) అనుభవము - విశ్లేషణ -
(7) Belief Relief -
(8) పరిప్రశ్న -
(9) చిన్న కథలు - అథారిటి -
(10) Glosary -
(11) పరిచయము -
(12) Article From Old Magazine – -

**భృక్తరహిత తారక రాజ యోగ సమాచార ద్వైమాస పత్రిక**

12-118, జానపాడు రోడ్డు, పిడుగురాళ్ళ యోగా స్కూలు,
**పిడుగురాళ్ళ - 522 413**, గుంటూరు జిల్లా. ఆం.ప్ర.
ఫోన్: 08649-252367, సెల్: 09849522671

# సభ్యులకు విజ్ఞప్తి

సాధక మిత్రులారా!

మాస్టరు గారి దయవలన మన పత్రిక ఎన్నో ఒడుదుడుకులకోర్చి మనగలుగుచున్నది. దీనిని నడపగలందులకు ఎందరో ఉదార స్వభావులు కార్పస్ ఫండ్ ఇచ్చి సహకరించిరి. వారాదరికి కృతజ్ఞతలు తెలియచేయుచున్నాము.

మనఅందరకు తెలిసినట్లుగనే అన్ని విషయములలో ఆర్ధిక వనరుల విలువలు పెరుగుట జరిగినది. మన పత్రికను ముద్రించి సభ్యులకు అందించు అన్ని విషయములలో రేట్లు పెరిగినవి. మన పత్రిక సభ్యులు కొద్ది మంది అగుట వలన మొత్తము భారము కొద్దిమందే భరించవలసి వచ్చినది. మన పత్రికను ప్రస్తుతము కంటే మెరుగైనదిగ రూపొందించుటకు ప్రయత్నము చేయుచున్నాము. అందువలన సామత్సరిక చందాను రూ.150/-లుగా చేయవలసి వచ్చినది. సభ్యులందరు సహకరించ వలసినదిగా కోరుచున్నాను.

2012వ సం॥నకు సభ్యత్వ రుసుము - రూ.150/-

జీవిత సభ్యత్వ రుసుము - రూ.1500/-

1 సం॥, లేక 2 సం॥ ల చందా కట్టేవారు పోస్టల్ యం.ఒ. ద్వారానే పంపవలసినది. ఆన్ లైన్ లో జమ చేయదలచినవారు **SBH A/C No:62203042790, J. Narayana Murthy IFSC code No: SBHY0020815** జమచేసి మాకు తెలియ చేయవలసినది.

ఈ మాసపత్రికను నిరాటంకముగా ఆర్ధిక ఒడుదుడుకులు లేకుండా నడపగలందులకు మనయోగా సెంటరులను నడుపు మిత్రులందు నూతన సభ్యులను చేర్పించవలసినది.

ఇట్లు
**జానపాటి నారాయణమూర్తి**
ఎడిటర్.

అడ్రస్సు :
**J. Narayana Murthy**
Cell: 98495 22671
12-118, Piduguralla - 522 413, Guntur Dist., A.P.



# PROCESS PREVIEW

## ఒంగోలు మాష్టరు గారి తెలుగు జనరల్ ప్రాక్టీస్

"పరమాత్మా! పరబ్రహ్మ!! తేజోమయా!!! నాదేహమును, మనస్సును, ఆత్మను తమకు అర్పణము చేయుచున్నాను. ఈ కింకరుని తమ దాసానదాసునిగా అంగీకరించి ఉద్ధరించి, దేహ, మన ఆత్మయుతుడనయిన నన్ను పవిత్రుని చేసి, తమ దివ్యసంకల్పమగు లోక కళ్యాణమునందు తమరు నాకు నియోగించిన ధర్మమును నెరవేర్చుటకు తగిన వానినిగా అర్హునిగా చేయుడు".

సాధన సమయములో అంతర్ముఖము అవ్వాలి. గమనిగా ఉండాలి. మన అంతరముగా మనలను నడుపు తేజోమయమయిన పరమాత్మ, పరబ్రహ్మమును తలచి వారి ద్వారా వచ్చు ప్రకంపనలను గమనించవలయును. పరబ్రహ్మమును మాస్టరు గారు Shyne-not (shyne=not unproductive or potential of productivity, shyne-not =potential of productivity producing a 'not'. it gives a throw to born a potential man) అన్నారు. పరిపూర్ణ మానవ నిర్మాణమునకు అవసరమైన నిర్మాణ సూత్రములను మనలోనికి పరబ్రహ్మము త్రొయును. ప్రస్తుతము మనము పరాధీనముగ, అస్వతంత్రులముగ ఉన్నాము. మనలను స్వతంత్రులను చేయు అనేక నిర్మాణ సూత్రములను పరబ్రహ్మము సరాసరి మనలోనికి నూతన యోగము ద్వారా ప్రవేశ పెట్టును. అవి పని చేయు విధానమును మనము సాధన సమయములో గమనించాలి.

దేహమును, మనస్సును, ఆత్మను అర్పణము చేయుటలోని పరమార్ధము ఏమనగా అందరూ చెప్పుచున్నట్లుగా ఆత్మ పరబ్రహ్మము ఒకటికాదు. ఆత్మ కంటే నేను వేరయి ఉన్నాను. అట్టి ఆత్మ కంటే భిన్నమైన నేను, నావి అయిన దేహము మనస్సు, ఆత్మలను అర్పించు చున్నాను. అను భావము ఉండవలెను. ఆత్మకంటే పరమైన నేను ఆ నేను ద్వారా జరుగు పరబ్రహ్మప్రమేయమును, ఆత్మను ఆధారము చేసుకొని ఉన్న స్థూలము వరకు గల అన్ని దేహములను గమనించాలి. మనము అర్పణము చేయబడిన ఆత్మ-అహంకార సంబంధమైనదని గమనించాలి. మన ఆత్మకు అంతరముగా గలదే అంతరాత్మ. ఆ స్థితి నుండి మనము పైనామము ద్వారా దాని క్రింది స్థితులను అర్పణము చేయుచున్నాను.

కింకరునిగా అంగీకరించమని వేడుచున్నాము. మనము నిజముగా కిం కరోతి-లాగా ఉండాలి. చెప్పినపని చేసి మరలా పని కోసము ఎదురుచూచే తత్వమే కింకరత్వము. అది ఆలవాటు చేసుకోవాలి. అదే నిరంతర పురోగతికి మార్గము.

మనము ఉద్దరింపుము (liberate) అని అడుగు చున్నాము. ఒక వస్తువును కాని, ఒక మానవుని కాని ఉద్దరింపవలెనన్న దానిని చాలాసార్లు మలచవలసి ఉంటుంది. ఆ ప్రయత్నములో అది ఎన్నో పరిణామములకు గురికావలసి యుండును. ఎన్నో విధములుగ ఎన్నో ప్రయత్నముల ద్వారా దానిని శుద్దిచేయుట జరుగును. అందువలన వచ్చు ఇబ్బందులను తట్టుకొనుచుండవలయును. అందులకు మనలను మనము సిద్దము చేసుకొనవలయును. "తట్టుకొను శక్తిని ఇచ్చి మలచువిధానమును మొదలు పెట్టమని" అనుకోవాలి.

సామాన్యముగా అధ్యాత్మికత అనగా మనకు తెలియని ఒక అతీతశక్తిని ప్రార్థించుట తద్వారా లబ్ది పొందుట. ఇది సహజమైనదియే. మాష్టరు గారు తను ఇచ్చిన అనేక కోర్సులను నామములు (Names) అని అనిరి. ఈ యోగమున చేయు కార్యక్రమమును Practice (సాధన) లేక Process (గతి, గమనము) అను పదములుగా నుడివిరి. ప్రార్ధన అనగా అక్కడ ఇద్దరు ఉందురు. ప్రార్ధించేవాడు, ప్రార్ధింపబడేవాడు. సాధనలో ప్రయత్నము చేయు వాడు మాత్రమే ఉండును. ప్రయత్నము ప్రయత్నఫలము మాత్రమే ఉండును. తను తన కోసము చేయు ప్రయత్నము తను పొందు ఫలము మాత్రమే ఉండును. లేక తను సృష్టి కొరకు చేయు ప్రయత్నము దాని వలన సృష్టి లో జరుగు ఫలితము ఉండును.

మన చెయ్యి ఒక పని చేయవలయును అనిన దానికి మనస్సు నుండి ఆజ్ఞ రావలయును. ఆ ఆజ్ఞకు చలనశక్తి సహకరించవలయును. అది పనిచేసినపుడు చేయి కదులును. ఈ విధమయిన ప్రక్రియ ద్వారా ఫలమును పొందు పద్దతిని ప్రాసెస్ అంటాము. ఇందులో చేయించేవి, చేసేది, చేసినందువలన వచ్చిన ఫలమును అనుభవించేది అంతా ఒక్కటే. అన్నీ దాని సముదాయములే. అదే విధముగా ఇంకకొంచము లోతుగా విచారించిన మన హయ్యర్, దాని క్రింది అవస్థలు, స్థూలము వరకు, అన్నీ కలిపి ఒక యూనిట్. ఈ యూనిట్‌లో హయ్యర్, ప్రమేయంతో



లోయర్ వరకు జరుగు ప్రక్రియను ప్రాసెస్ అంటారు. ఈ ప్రాసెస్ వలన ప్రయోజమము పొందునది అదే అనగా ఎవరు ప్రయత్నము చేయుచున్నారో వారే. ఈ ప్రాసెస్‌చేయునది వారే. దీనిలో ఇతరుల ప్రమేయమునకు తావులేదు.

మాస్టరు గారు నిర్ణయించిన నామములన్నింటికి ఒక గతి గమనము-గమనములో జరుగు వర్కింగు ఉండును. కావున ప్రతి సాధనకు ప్రతినామము యొక్క గతి, గమనమును గమనించిన అనగా అతనిలో జరుగు వర్కింగ్‌ను గమనించవలయును. ప్రతి సాధకుడు ప్రతినామమునకు మాష్టరు గారు నిర్ణయించిన ఉద్దేశ్యము (view) ను తెలుసుకొని దాని గతి గమన గమనిగా ఉండాలి. అదియే Observation of working.

మాష్టరు గారు నిర్ణయించినదే ఈ యోగములో ధర్మము. మాష్టరు గారు నిర్ణయించిన ధర్మమును అనుసరించ గల సామార్ధ్యమును మన అంతర్ సామార్ధ్యము నుండి పొందు ఏర్పాటు జరుగును. అది మన విశ్వాశముపై ఆధారపడి ఉంటుంది. మనము పనిచేయలేని అవయవమునకు పనిచెప్పక ఆ పనిని మరియొక అవయవముతో చేయు ప్రయత్నము ఎట్లా చేస్తామో అదే విధముగా మనహయ్యర్ స్థూలము చేయలేని పనిని మన శరీరమునకు అప్పచెప్పదు. మనము ఒక పనిని చేయవలసి వచ్చినది అనిన దానికి అవసరమైన సామర్ధ్యమును కూడా అది ఇచ్చును అనే విశ్వాశం మనకు ఉండాలి. మనకు ఏదయినా సమశ్య వచ్చినప్పుడు ఆ సమశ్యను ఎదుర్కొనగల సామర్ధ్యము తేడా దానితో పాటే మనకు ఇవ్వబడుతుంది.

ఈ నామము ద్వారా తెలియునది ఏమనగా మాష్టరు గారి సంకల్పము అయిన నూతన సత్యనిత్య అమృతత్వ స్థితిని పొందు మానవనిర్మాణము అనేది దివ్యమైన సంకల్పము. దీని వలన దివ్యశరీరము ప్రతి సాధకునికి లభించును. దైవత్వము కంటే దివ్యత్వము మహోన్నతమయినది. అందువలన ఈ యోగము ఉత్కృష్టమైనది.

పై విషయములన్నింటిని జ్ఞప్తియందుంచుకొని సాధన సమయమున మనస్సును బాహ్య విషయములవైపు మళ్లినప్పుడల్లా అంతర్ ముఖము చేయుచు, అంతర్ విషయ గమనిగా మనలో జరుగు ప్రాసెస్‌ను తద్వారా పొందు ఫలమును గమనించాలి. పరబ్రహ్మము మొదలు ప్రస్తుతస్థూలము వరకు మనకు గల మన సొంత అస్థిత్వస్థితుల మండలమును గమనిస్తూ ప్రాసెస్ చేయాలి.

# యోగము

యోగః చిత్త వృత్తి నిరోధః

ఇది "పతంజలి" యోగ స్వరూప లక్షణము గురించి చెప్పిన మొదటి సూత్రము యోగము, చిత్తము, వృత్తి గురించి తెలుసుకుందాం.

యోగము = కలయిక = ఏది దేనితో కలుస్తుంది.

హయ్యర్ ఇంటెలిజన్స్ - లోయర్ ఇంటలిజన్స్‌తో కలియుట.

పరమాత్మ - ఆత్మతో కలియుట.

నిరాకారమ్ - సాకారమ్‌తో కలియుట

మనము - నేనుతో అనుసంధానమగుట

We penetrating me.

అనంతతత్వము - కించితత్వముతో కలియుట

అ వ్యక్తము - వ్యక్తముతో కలియుట

అన్ మానిఫెస్టెడ్ - మానిఫెస్టెడ్ తో కలియుట

(మానిఫెస్టెడ్ అనగా మహా పరనిర్వాణ నుండి స్థూలము వరకు

అన్ మానిఫెస్టెడ్ లనగా పరబ్రహ్మము నుండి మహా పరనిర్వాణ వరకు)

పైన చెప్పిన వాటిలో ఒకటి రెండవ దానితో కలియుట యోగము. అనగా ఈ రెండు కలిసి లేవు అని అర్థమగుచున్నది. మరి ఈరెంటిని విడదీయునది ఏమిటి. అహంకారతత్వము గల ఆత్మ దాని బుద్ధి దాని మనస్సు.

ఈ అహంకార తత్వ ఆత్మ ఏర్పరచుకున్న వివిధ లెవెల్స్ గాగల మహా పరనిర్వాణ నుండి స్థూలము వరకు గల అగ్ని స్థితులు. ఈ అగ్ని ఆవరణ (P to MPN వరకు) మాధ్యమముగా నున్నది. ఈ మాధ్యమముతో కూడి ఉన్న ఆసాంతపు అన్యపరార్థ అనుసంధాన ఆవరణగా గల అస్థిత్వమునే మీడియం అంటాము. ప్రతి మానవునకు ఈ మీడియమ్ ఉంటుంది.

Medium అనగా that-which allows.



మాధ్యమము అనగా తన నుండి తనకతీతమైన శక్తిని ప్రవహింపచేయునది.

స్థూల మనస్సును బాహ్య విషములవైపు మరలించక అంతర్ ముఖము చేసిన అది తన పైస్థితులను ఉత్తేజ పరచును. అందువలన అది పైన చెప్పిన 'మీడిమం' గుండా ప్రయాణించునట్లుగా చేసి తన (మీడియమ్) అంతరాంతరములతో అనుసంధానమగునట్టు చేయును. ఇది స్వప్రయత్నము వలన జరుగును. అట్లు అనుసంధానమును పొందుట యోగము అగును.

పై నున్న Highest self కు అర్పణము చేసుకున్న అది మీడియమ్ ద్వారా క్రిందనున్న Lower self తో అనుసంధానము అగును. ఈ విధమయిన అనుసంధానమును కూడా యోగము అగును.

మొదట చెప్పిన క్రింది నుండి ప్రయత్న పూర్వక అనుసంధానముతో ఇంద్రియ అనుసంధానము వదిలి అంతర్ ముఖము అగుట వలన బాహ్యాజ్ఞానము నశించుచున్నది. అంతర్ముఖ అనుసంధానము తెగిన మరల బాహ్య ఇంద్రియ అనుసంధానము జరుగుచున్నది.

మన మార్గములో హయ్యర్ సెల్ఫ్ లోయర్ సెల్ఫ్‌లో అనుసంధానము అగుట వలన లోయర్ సెల్ఫ్‌కు గల ఇంద్రియ సంసర్కమును త్యజించకుండగనే యోగ ప్రక్రియజరుగుచున్నది.

**చిత్తము** :- అంతఃకరణ. అది నిశ్చల తటాకమువంటిది.

ఇంద్రియములు, మనస్సు, బుద్ధి, అహంభావము వీటిని అంతఃకరణ చతుష్టయం అంటారు. ఇవన్నీ చిత్తము చేసే వేరువేరు వ్యాపారాలు.

వృత్తి :- సుడిగుండము : తనచుట్టూ తాను తిరిగేవి 'భావములు'.

అంతఃకరణ ద్వారా ప్రవహించే భావములను వృత్తులు అంటారు. ఇవి బాహ్య నుండి అంతరములుగ స్థిరపడినవి, ఇవి ఒక రకం. అంతరము నుండి బాహ్యమునకు వచ్చునవి ఒక రకం.

మన అంతరాంతరములో గల పరబ్రహ్మం నిరంతరం మన అంతరాంతమును శుద్ధిచేయుటకు బయటకు త్రోయు త్రోపు ద్వారా అంతర్ వృత్తులు బయటకు నెట్టబడుతవి.

యోగము లో మన హయ్యర్ మన లోయర్‌తో అనుసంధానమై యోగప్రక్రియ జరుగునపుడు జరుగునది ఏమనగా మనలోపలి వృత్తులను పరబ్రహ్మ ప్రమేయముతో బాహ్యమునకు నెట్టుట జరుగును. ఈ ప్రక్రియ పై నుండి క్రిందికి మన యోగ విధానములో జరుగును.

తటాకములోని అలలను నివారించవలయునన్న అలలకు కారణమైన బయటి వత్తిడులను లేకుండా చేయవలయును., బాహ్య ఆలోచనలు, ఇంద్రియ అనుసంధాన విషయగ్రాహ్యములను నివారించి నిరోధించి అంతర్ ముఖము కావలయును. పతంజలి చెప్పినది ఇదే బాహ్యప్రమేమములను ఆపివేసి చిత్తములో గల అలలను నివారించిన యోగము లభించును.

కానీ మన యోగములో మనస్సు బాహ్యవిషయ గ్రాహ్యస్థితియందుఉన్నను (అనగా Consciousness ఉన్నను) పై నుండి ఆది ఫోర్సు క్రిందికి మాధ్యమము ద్వారా క్రిందికి దిగివచ్చి యోగప్రక్రియను జరుపును. దీని వలన చిత్తవృత్తులను మన అంతఃకరణ నుండి బయటకు నెట్టివేయుట జరుగును. చిత్తమునకు వృత్తులనుండి వియోచనము జరుగును. ఇది జరుగు విధానము ఒక చిన్న ఉదాహరణ ద్వారా వివరించెదను. మన హయ్యర్ ఒక విశాల ఆవరణ. మన లోయర్, హయ్యర్ కుంచించుకొనుట వలన ఏర్పడిన ఒక అతి చిన్న ఆవరణ హయ్యర్ నుండి లోయర్ వరకు Outlets విసర్జనా మార్గములు ఏమీలేవు. ఈ లోయర్ అయిన స్థూలమునకు మాత్రమే విసర్జన అవయవములు ఉన్నవి. మన యోగ ముప్రకారము మన కుండలినీలో మాష్టరుగారి అణువు ప్రవేశపెట్టిబడినది. అది తనకు గల ఆకర్షణ సామర్థ్యము వలన మన హయ్యర్ లో ఉన్న అన్ని రకముల వృత్తులను తనదాకా లాగి విసర్జన అవయవముల ద్వారా బయటకు నెట్టివేయును.

మనలో జొరబడ్డ అతిశక్తివంతమైన మాష్టరు గారి అణువు వృత్తులను నిరోధించక బయటకు లాగి మనస్సు ద్వారా ఇంద్రియముల ద్వారా బుద్ధి ద్వారా బయటకు నెట్టి వేయును. సుడిగుండముల లాంటి వృత్తులను నిర్వీర్యము చేసి నిలకడ గల అంతఃకరణను ఏర్పరచును.

నిలకడ గల అంతఃకరణ ఏర్పడ వలయునన్న రెండు రకముల వృత్తులను పారద్రోలవలయును.



అగ్ని ఆవరణలోని నిర్మాణ కార్యకర్తలు ఏర్పరచిన వృత్తులు, జన్మపరంపర ద్వారా వాటితో సంయోగించి నిలబెట్టుకొన్న వృత్తులు, ఇవి అన్నింటిని యోగప్రక్రియ (Yoga Working) ద్వారా తొలగించుకొనిన తరువాత మన అంతరాంతరములో భుక్తముగాగల వృత్తులను రహిత లెవెల్ సహకారముతో బయటకు నెట్టివేయుట జరుగును.

Warz x recur x spoils of faries by lung teny

మనలోని warz అనే పరమాత్మతత్వము అనేక పద్ధతులలో అనేక లోపభూయిష్టమైన అచిరస్థితులకు, ఇంకనూ రూపుదాల్చని అనేక అలాంటి స్థితులను rapid movement ద్వారా మన అంతఃకరణ నుండి తొలగించును. ఇదియే మన యోగములోని చిత్త వృత్తి నివారణ.

యోగ : చిత్త వృత్తి నిరోధః అనుటకంటే యోగ : చిత్తవృత్తి నివారణః అనుట మన యోగ లక్ష్యం.

## Symbols - Explanation

**POINT : బిందువు**

Point is a circle with zero radius.

రేడియస్ 'సున్న' గా ఉన్న సర్కిల్‌ను 'పాయింట్' అంటారు. మనము సర్కిల్‌ను ఎంత చిన్నదిగా వ్రాసినా దానికి కొంత పరిమాణము ఉంటుంది. రెండు డైమెన్షనల్ ఆవరణలో అతిసూక్ష్మమైనది 'పాయింట్' అదే విధముగా రేడియస్ లేని గోళమును కూడా పాయింట్ అనవచ్చును.

ఒక నిశ్చల తటాకములో వచ్చు ప్రకంపనమునకు ఆది స్థితిని 'బిందువు' అనవచ్చును. అదియే ఆ ప్రకంపనమునకు మొదలు (Begin) కాని ఆప్రకంపనము మొదలునుండి కంపనము వ్యాపింపగనే ముందుకు సాగగనే (Prolong) దాని కేంద్రబిందువు మరల ప్రకంపన రహితమగును. మరియొక ఒత్తిడితోనే మరల అక్కడ చలనము కలుగును. వత్తిడి వలన కదలిక, కదలిక వలన కొలనులోని స్థిర అణువులు చలనమును పొందుట జరుగును. చలనశక్తిని కొలనులోని ఏ అణువు సొంతము చేసుకొనలేదు. చలనశక్తి, ఒత్తిడిని ఇచ్చుదానిదేకాని ఒత్తిడిని పొందు దానిది కాదు.

ఈ ఆలోచనలో మనము గమనించిన వత్తిడి తటాకమునదికాదు అని తెలియును. ఇక్కడ రెండు రకముల అవస్థలు కలవు. వత్తిడి పొందునది. వత్తిడి ఇచ్చెడిది. వత్తిడి పొందు ఆవరణవేరు. ఇచ్చు ఆవరణ వేరు.

ఎప్పటి నుండియో ఎన్నో మీమాంశల వలన మనము వినుచున్నది ఏమిటంటే ఉన్నది ఒక్కటియే. అదియే పరిపరివిధముల రూపాంతరము చెందినది అని.

ఉన్నది పూర్ణము నిండైనది. అది Omnipotential అత్యంతశక్తిత్వము, అనంతశక్తి, దానిని తొలచునది ఏదీ లేదు. అదియే అన్నింటిని తొలచును. మరి ఇట్టి దాని నుండి రెండవది ఏవిధముగా ఉద్భవించినది. దానిలోని ప్రతి అణువు అంతేశక్తి వంతమయినది అలాంటి అణువును ప్రకంపింపచేయుశక్తి ఎక్కడిది. ఆ ప్రకంపనము ఎట్టు వ్యాప్తి చెందును. ఒక ఘనీభవించిన స్థూల అవస్థలో దాని మధ్య భాగము నుండి ఒక ప్రకంపనమును అదియు దానంతఅదిగావచ్చు పద్ధతిని మనము ఊహించగలమా? మనవల్లకాదు.

గొడ్రాలి కుమారుడు అని అనుట ఎంతసమంజసమో అనంతశక్తిత్వములో ప్రకంపనము పుట్టుట కూడా అంతే సమంజసము అను అనుకొనుట సహజము. కానీ అది unlimited and ever expanding అని కూడా చెబుతారు. అందువలన అది ఏదో ఒక తన అంతర్ ప్రమేయముతో ఈ వ్యాపకత్వము జరుగుచున్నది అని తెలియుచున్నది. ఆ వ్యాపకత్వమును అది సంకల్పించినప్పుడు తన అనంత ఆవరణలో ఏ బిందు స్థితి నుండి అయినను మొదలు పెట్టకలదు. మనము మన ఆవయవములలో దేనికైనా మన సంకల్పముతో చలింపచేసినట్లుగా అది తనలోని అనేక స్థానముల నుండి మొదలు పెట్టి తన లాంటి పూర్ణ అవస్థలను, జ్ఞానముతో కూడిన అవస్థలను, తయారు చేయతలచుట వలన అనేక చోట్ల అనేక స్థలముల నుండి తన భావప్రమేయమును మొదలుపెట్టినది. అట్టి మొదలలుగా గల భావకేంద్రములను బిందువులు అంటారు.

....... continued



## అధారిటీ

ఒక రాజుగారికి భగవత్ చింతన ఎక్కువ. వారు ఒక మారు గాయత్రి మంత్ర విశిష్టత గురించి ఒక పండితుని ద్వారా ఈ క్రింది విధముగా వినియున్నారు.

ఆ మంత్రము ఉపాసన చేసిన "మనస్సు అంతర్ ముఖమై మన అంతర్ ఆవరణ ఉత్ప్రేరణ పరచబడి తద్వారా బహిర్ ఆవరణను పరిశుద్ధము చేసి ఆధ్యాత్మిక పురోగతి చెందవచ్చును" అని గాయత్రి మంత్రమును నేర్చుకొని ఆధ్యాత్మిక పురోగతి చెందవలయుననే తపనతో తన మంత్రి గారిని ఆ మంత్రము చెప్పమని అడిగినారు.

మంత్రి గారు ఎన్నిసార్లు అడిగినను చెప్పుటకు ఇష్టపడుట లేదు.

అందువలన తన కొలువులో గల వంట బ్రాహ్మణుని పిలిచి గాయత్రి మంత్రము చెప్పించుకొని అతని ద్వారా మంత్రమును నేర్చుకొనిరి.

తరువాత మంత్రి గారితో నీవు నాకు గాయత్రి మంత్రము చెప్పకపోయిన నేను దానిని పొందలేనను కొన్నావా? నేను ఆ మంత్రమును నేర్చుకొన్నాను, అని అనిరి.

అప్పుడు మంత్రి గారు రాజుగారిని ఆ మంత్రమును ఉచ్చరించమనిరి. రాజుగారు దానిని ఉచ్చరించిరి. మంత్రి గారు విని మీకు ఆ మంత్రము సరిగా ఉచ్చరించలేదు. మీరు తప్పుచదివినారు అని అనిరి.

అప్పుడు రాజుగారు తనకు మంత్రమును నేర్పినవంట బ్రాహ్మణుని సభకు పిలిపించి వాని చేత చదివించిరి.

మంత్రిగారు అతను చదివినది సరిగానే ఉన్నది కానీ మీరు చదివినది సరిగాలేదు అనిరి. అందులకు రాజుగారు నేను కూడా అతను చదివినట్లుగానే చదివితిని అందులో తప్పుఏమి ఉన్నది అని అనిరి.

అప్పుడు మంత్రిగారు రాజుగారితో మీరు చదివినది తూచ అదే విధముగానున్నను మీ ద్వారా ఆ శబ్దము మీకు ఫలితము నివ్వదు. ఇది నిశ్చయము అని అనిరి. అందులకు రాజుగారికి కోపము వచ్చినది.

రాజు గారి కోపమునకు మంత్రిగారు పట్టించుకొనకుండా 'రాజుగారు గాయత్రి

మంత్రమును తప్పుగా చదువుచున్నారు. అందులకు శిక్షగా రాజుగారికి 5 కొరడాదెబ్బలు కొట్టమని అక్కడి భటులకు ఆజ్ఞను ఇచ్చినారు. భటులు మంత్రిగారి మాటలకు విస్మరించి మెదలకుండా ఉన్నారు.

మంత్రి గారు మరల ఆజ్ఞాపించినను భటులు ఆపని చేయలేదు. అప్పుడు మంత్రిగారికి మతిభ్రమించి నాకు శిక్ష వేయుచున్నారు ఇది భరించరాని నేరము ఇది సభలో తమకు అవమానకరమని తలచి మంత్రిగారి వికృత చేష్ఠకు శిక్షగా మంత్రిని 5 కొరడా దెబ్బలు వేయమని రాజాజ్ఞ జారీ చేసిరి. వెంటనే భటులు మంత్రిగారి మీద శిక్ష అమలు పరచిరి. అప్పుడు మంత్రి గారు పెద్దగా నవ్వుచు నేను చెప్పినది ఋజువయినది అని అనిరి.

రాజుగారికి ఏమి ఋజువయినదో అర్థము కాలేదు. రాజుగారు వివరించమని మంత్రిని అడిగిరి. మంత్రి గారు ఈ విధముగా సమాధానము చెప్పిరి. రాజా నేను రాజుగారిని 5 కొరడా దెబ్బలు కొట్టమని ఆజ్ఞాపించగా అది అమలు జరుగలేదు. కానీ మీరు నన్ను కొట్టమని ఆజ్ఞాపించగా వెంటనే అమలు అయినది. చూచితిరా తేడా? ఒకే ఆజ్ఞ నానోటి నుండి వచ్చినది అమలు కాలేదు. మీనోటి నుండి వచ్చిన ఆజ్ఞ అమలు అయినది. అధికార పూర్వక ఆజ్ఞకు అనధికార ఆజ్ఞకు ఉన్న తేడా ఇదే. మీరు గాయత్రి మంత్ర ఉపాసన చేసి దానిని సిద్ధించుకొనవలయునన్న ముందుగా మీరు దానిని ధరించగల అధికారమును పొందవలయును. అది లేకుండా ఉచ్ఛరించిన ఇప్పటి మాదిరి అనధికార ఆజ్ఞగనే పేలబోవును, అని వివరించిరి.

ఒక మంత్రోపాసనకు అధికారము ముందుగా సంపాదించవలయును అను విషయము ఈ కథసారాంశము.

మనది రాజయోగము, నిరంతరఅభ్యాసము అవసరము. మనది ప్రత్యక్ష అనుభూతి మార్గము. మనము చేయు నామముల వర్కింగ్ ను భరించవలయున్న ముందుగ వాటిని ధరించగల సామర్థ్యమును పొందవలయును. ఈ సామర్థ్యము మనకు జనరల్ ప్రాక్టీస్ ద్వారా లభించును. అందువలననే జనరల్ ప్రాక్టీస్ చేయకుండా ఏమీ చేయరాదు అనే నిబంధన ఉన్నది. అదే విధముగ ప్రిపరేటరీ కోర్సెస్ చేయకుండా



మిగిలిన కోర్సులు చేయరాదు.

# Informaton for Enquirers

## జిజ్ఞాసువులకు సూచన

Master CVV

Prof. P. Narasimham Pantulu garu

ఈ యోగపద్ధతి 1910 మే మాసాంతమున, (29) అతి నిరాడంబర పరిస్థితులలో ప్రారంభమయినది. అయ్యది ఈయుద్యమ ప్రతిష్ఠాకపులయిన Master CVV ఈ భూమండలమున నూత్న పరిణామ ప్రకారమును ప్రప్రథమమున స్థాపించుటకై స్థూల మానవ కేంద్రముగా ఏర్పడిన సమయమని చెప్పవచ్చును. దీనిని క్రింద తెలుపబోవు కారణములవలన ప్రత్యక్షానుభూతి మార్గమని నిర్వచింపవచ్చును. వారు తమ పూర్వ స్నేహితులను, బంధువులను కొందరిని చేర్చి కోరినవారికెల్లరకు పంచి ఇచ్చుటకై తమ హస్తగతమయియున్న ఆత్మోన్నతి కనువగుసాధనోపాయమును తమతో కలిసి అనుష్ఠించిన యెడల మానవ విజ్ఞాన చరిత్రము విని యెఱుగనట్టియు ఈ వ్యక్తి లోకమున తగినట్టియు సిధ్యున్నతుల పదములను వారు పొందగలరని బోధించి తన్మూలమున ఈ సంఘటనకు ప్రాతిపదికను వేసిన వారైరి. ఈ నూతన మార్గ ప్రారంభము సర్వ చైతన్యమున కారకమయిన ఆయాది కారణముయొక్క అనుగ్రహ సంజాతమనియు ఎన్నడును మఱియే మానవుడును చేసినదియు-చేయగల్గినదియు కాదనియును ఆయన తన ఇచ్ఛ వచ్చినప్పుడు ప్రకృత సృష్టి విధానములో ప్రవేశించి పరిణామ పథమున నూత్న ప్రాకారమును కల్గించుననియు తన నూతన విధానములోనికి చేరగోరువారిని యదృచ్ఛచేవలె చేర్చుకొని వారియందును వారి ద్వారమునకు విస్తృతి సాధనములను కల్పించుకొనుననియు ముందుగా మనము స్పష్టముగా తెలుసు కొనవలసియున్నది. నిమ్నావస్థ యందున్న సృష్టి క్రమమున ఉత్తమ గణ్యమగు మానవజాతికంతకు అనువర్తించి ప్రస్తుతసృష్టి పరిస్థితులను బట్టి కాలదబద్ధుడయియున్న ప్రతి వ్యక్తికిన్ని నిత్యత్వమును పొందింపగల జీవితోత్తేజమును ఇచ్చుట ఈ నూతన విధానము

యొక్క పరమార్ధమయి యున్నది.

మానవసామాన్యునిచే గాక ఆది కారణుడయిన యా పరమపురుషునిచే ప్రతిష్టింపబడిన ఈ నూతన విధానము యొక్క ఉద్దేశ్యమును చక్కగా గ్రహింపవలయునన్నచో, యోగమనగానేమి? ఈ సృష్టి క్రమములో మానవుని స్ధానమేది? ఆత్మ వికాస సాధనమయిన ఈ నూత్న ధర్మము మానవునెచ్చట చేర్చుచున్నది? అని ఇంచుక విచారించవలసి యున్నది మఱియును పైనిచెప్పిన నూత్న పరిణామ ప్రకారము ప్రకృతము సృష్టింపబడిన పదార్ధములలో ఉత్తముడయిన మానవుని సమగ్ర విలక్షణత్వ సమన్వితమయిన క్రొత్తపదార్ధముగా మార్చునది కనుక దీనికి నవవిధానమని పేరిడితిమని మరువగూడదు.

ప్రస్తుతమున్న అన్ని యోగమార్గములయందును రహస్య తంత్రములయందును మానవుడు పొందదగిన గమ్యస్ధాన యొక్కటియే, అనగా ఈ నూతన మానవ పరిణామ ప్రకారముననుసరించి మానవ ప్రకృతిలో అంతర్గర్భితమయిన శక్తుల ననుసరించి భౌతిక పరిధుల నతిక్రమించి ఉన్నతావస్థలో మహానందము ననుభవించుటయే ఆ‘ సమాన ధర్మయి యున్నది. స్థూల శరీరము తనస్వాభావిక శక్తతచే సమాధి పారవశ్యము మహానంద స్థితి మొదలగు నుదాత్తావస్థలయొత్తిడిని ఒక్క బిగువున భరింపజాలకుండుటచే ఏదో యొక విధమయిన స్థూల శరీర విస్తృతికి పాలు కావలి వచ్చినది. అనగా స్థూలదేహమునకేదో విధముగా నష్టము కలిగించుటచేతనే యోగము సిద్ధించుచున్నది. అందుచేతనే ఈ యోగసాధనలలో కొన్నిటియందు స్థూలశరీరమునుపేక్షించుటయు క్లేశ పెట్టుటయు సంభవించుచున్నది. స్థూలశరీరమును విడువనిది సమగ్రముక్తిని ప్రాప్తింపజాలమని చెప్పు సిద్దాంతులును కలవు. ముక్తియననేమియో సంపూర్ణముగా తెలియకపోవుటయే కాక ఈ సిద్ధాంతములు స్థూలదేహ నిర్మాణముయొక్కయు తత్కార్యముల యొక్కయు విలువలను గుర్తింపలేకున్నవి.

సమాధి స్థితి యందు లభించినటువంటి జ్ఞానమంతయు, ఒక వస్తువును ముఖాముఖిగా జాగ్రదావస్థలో చూచినప్పుడు కలుగు జ్ఞానము యొక్క నిశ్చయము



లేక, స్వప్న పభేదముగనే మనము గమనించవలసియున్నది. జాగ్రదావస్థలో నుండు జ్ఞానమునకును, సమాధ్యవస్థలో నుండు జ్ఞానమునకును, కలుగు పరిచ్ఛిన్నతయే యీ లోపమునకు కారణము. జాగ్రదవస్థలోని విషయములు ఎంత విరళముగా జ్ఞాపకము పెట్టుకొన్నను, ఒక యవస్థ నుండి రెండవ యవస్థకు మార్పు శ్రీఘ్రముగా కలిగనను నూత్న పరిస్థితులు వింతగనే కన్పట్టును. ఈ పూర్వ సాధనలలో ఎట్టి ఔన్నత్యమును సంపాదించినను ఒక అవస్థలోనున్నప్పుడు, ఇతరావస్థలలోని పరిస్థితులతో ఏక కాలమున సంబంధము లేకపోవుటయు, తన్మూలమున కలిగిన పరిచ్ఛిన్నతయు, ఈ పద్ధతులలోని పెద్ద లోపమయియున్నది. ఈ లోపము వీరవలంబించు సాధనములకు, సంబంధించినది కాక, మానవ ప్రకృతియందలిది అనియే చెప్పవలసియున్నది. వీరవలంభించు సాధనలు మానవప్రకృతి కనుగుణముగనే యున్నవి. అపరిచ్ఛిన్న జ్ఞానమును, సాధ్యపఱచునట్టి పరిస్థితులు మానవప్రకృతిలో లేవని స్పష్టమగుచున్నది. ఈ నూతన విధానము అపరిచ్ఛిన్న జీవితమునకును, అపరిచ్ఛిన్న జ్ఞానమునకును, కేంద్రమును కల్పించుటయే పనిగా పెట్టుకొన్నది. కనుకనే దీనికి నూతన సృష్టియనియు, నవ్య పరిణామమనియు నామములు, సృష్టి పరిణామము యొక్క ప్రస్తుతస్థితిలో ఈ యుత్కృష్ట కార్యమును సాధారణ మానవుడుకానీ, అతిమానుష శక్తిసంయుతులగు లోక పాలకులుగానీ, సంకల్పించక, ప్రారంభించక లోకాతీతుడయిన ఆది కారణుడే ఏల పూనుకొనెనో, మనము సులభంగా గ్రహింపవచ్చును. ఈయాది కారణమే సృష్టిలోని భౌతికాంతరువులో ఉన్నత పదార్ధమగు మనుష్యునిలోనికి దిగి, అవసరమైన మానవ పునఃసృష్టిని కావించుచున్నది.

ఎవరు తన మొదటి స్థూలమానవస్వరూపమున ఈ నూత్న విధానమున అదిష్టాత అయ్యెనో ఎవరియందు ఎవరి ద్వారమున ఈ నూతన విధానము కేంద్రీకరించుకొని, విజృంభించెనో, ఆ మహా పురుషుడు భాషా సౌలభ్యమునకయి మాష్టర్ అని పిలువ బడును.

ఈ నవవిధాన ఆదర్శమును ఆచరణ లోనికి తెచ్చు మార్గమును, దృష్టిభేదముతో నిర్వచింపవచ్చును. దీనికి ఉదాహరణముగా ప్రపంచము యొక్క

ఉత్తమ నిర్మాణ విషయమున మన విజ్ఞానము ప్రసరించినంతపట్టు అతి ప్రాముఖ్యవంతమగు సంగతిని ఈ సందర్భమున పొందుపఱచవచ్చును. పతంజలి యోగ సూత్రములయందు కాకున్నను, యోగులయానుభవమును యోగా వాఙ్మయమును, ఇంచుక పరిశీలించిన వారైనను, కుండలిని గూర్చి వినియుందురు, ఒక విధముగా చూచిన కుండలినీ శక్తియొక్క ఏదోనొక ప్రభేదమును ఆధారముగా ప్రతిపాదింపని యోగమేలేదు. ఈ కుండలిని దానియొక్క యంతర్నిర్మాణము ఏ విధమైనదియు, ఎక్కడనుండి అది వచ్చినదియు అది ఎక్కడ ఎందులకుంచబడినదియు ఎవరి చేత నైనదియు దానియొక్క శక్తులెట్టివి దాని భవిష్యత్తేమి అనియు మనకు వివరించు విస్తృత ప్రమాణము కానరాదు. ఇట్లు ప్రశ్నించుట సులభముగాని ప్రత్యుత్తరించుట మిగులకష్టము. కుండలినియొక్క సమగ్ర వృత్తాంతమును వివరించుననువులేదు కాని, ఒకటి రెండుసముచిత సూచనలను వివరింతుము, మూలప్రకృతి యొక్క నిర్మాణ హేతు భూతమగు మూలకందమైకుండలిని యున్నది. అది అంతర్గర్భితమైన శక్తితో కొన్ని కొన్ని కార్యములను జేయు నిర్ణీతశక్తులను కలిగియుండి తన యొక్క అంతరిక ప్రకృతిని ప్రస్తుతము వివరించుటకు బాధ్యతలేనిదానివలె తనలోమాత్రము సంపూర్ణముగా సంలగ్నమై ప్రపంచము నొకానొక సంబంధము ననుసరించి తెలియుటకుగాక కొన్ని బాహ్య కేంద్రముఖ ద్వారమున కార్యములయొక్క నిర్విధానవిభాగము ననుసరించి కొన్ని విధానములను బాహ్యముగా ప్రదర్శించుటకు మాత్రమే పనిచేయుచు కొంతకు గొంత బాహితపుచ్చుచున్నది. అదియునుగాక అయ్యది మన స్వల్పకాంక్షలను వినోదములకునులోబడియుండునా? మనమే ఆ కుండలినీయొక్క శక్తిని మన మూహింపవచ్చును. కుండలిని భేదించుటకును వశపరచుకొనుటకును బాహ్య సంయోగముచే అనువుకాని యట్లు నిర్మింపబడియుండ యెట్టి యోగియైనను కేవలము దానియొక్కలీలలకు లక్ష్యముగా బద్ధుడైయుండగా కుండలినిని తనయొక్క శక్తివలన విజృంభింపజేసి దాని కార్యముల యొక్కయు జ్ఞానము యొక్కయు సంపత్తును వశపరుచుకొనునని మనము సామాన్యముగానుడువుట అర్థములేనిది. ప్రప్రథమము నుండియు అమిత జాగ్రత్తతో పరీక్షింపబడుచు బాహ్యముగా వ్యక్తీకరించుటకు కేంద్ర



సంలగ్నమైన ఉత్తేజక శక్తి ఈ కుండలినికే ఈయబడి యున్నది. ఆయుత్తేజకశక్తి తనలోనుండి బాహ్యమునకు కార్యముయొక్క ముఖ్య సాధ్యతా శక్తిని నిరూపించుచు మనుష్యునిలో నుండి స్వతంత్రమును స్వయం సంపూర్ణమును సత్యమగు పరిమిత విశ్వమును నిర్మించు కేంద్రముగా నిలుచుచున్నది. ఈ కుండలినిని నిర్మితమై ప్రభువుని స్వీకరించుటకయి నిరీక్షించుచున్న దేవాయతనముతో నుపమింపవచ్చును. నేటికి ప్రభువందులో నివసించుటకు వచ్చియున్నాడు. ఒక విధముగా చూచిన ఈ ప్రపంచమున నూత్నముగా ప్రతిష్టింపబడిన విధానము యొక్క ప్రాముఖ్యము స్పష్టపడుచున్నది. ఈ నూతన పరిణామ దృష్ట్యా విచారించిన ప్రస్తుతము ప్రపంచములో మన ముత్తమమనుకొనువస్తువులు కూడ కేంద్రరహితములును వ్యక్తిత్వరహితములును అగుటవలన ఇందనుక మనము వ్యక్తిత్వము కూడికొంటిమనుమాట బూటకమై ఇకనుండి మాత్రమేమనము వ్యక్తులమగుటయును సంభవించుచున్నది. ఇక నుండియు ఆత్మ వ్యక్తిత్వముతో కార్యములు సంభవింపదగిన ప్రదర్శనము అయియున్నది. ఈ నూతన ఋజుమార్గానుష్టానమువలన మనము పొందదగిన స్ధితి స్థూలముగా నిదియై యున్నది.

మనము నూత్నమార్గ విధానముయొక్క స్థూలవిజ్ఞానమును సంపాదించుటకు కొంత ప్రయత్నింతము, మనుష్యుడు లేక మానుష జీవిత జాగ్రత్తయును కుండలిని యొక్క సత్యకార్యమింతదనుక ప్రారంభింపబడలేదు కనుక మానవాయువ నిర్మాణమునకు సాద్యమైనంత పట్టు, ఈ కుండలినీ కార్యజాతము యొక్క పద్ధతి ననుసరించి నిరూపించవలసి యున్నది. ఎచ్చటనైనను ఏ కార్యమైనను దాని రూపము నేర్పఱచు ప్రకృతియొక్క నియమములకు బద్ధమై యున్నది. ప్రస్తుత నిర్మాణవిధాన ఫలితముగాతెలియదగిన లోకముల యందలి-అంతరములందలి-కార్యములందలి-వైవిధ్యము కుండలినియొక్క నిజ కేంద్రము లేకపోవుటచేతనే కలిగినదని మనము సుళువుగా తెలిసికొనవచ్చును. ప్రస్తుతము సహజ కుండలినులయొక్క ఆకృతులుగా మాత్రమేయున్న మనయందు ఎప్పుడు కేంద్రము శాశ్వశ జీవకళికను ప్రవేశపెట్టి కార్యమును ప్రారంభించునో అప్పుడు మాత్రమే అట్టి అసంపూర్ణతయు జాగ్రత్తతో

కూడిన కార్యములయందలి విచ్ఛిన్నతయును మాసిపోవును, పోగలవు. మరియొక విధముగా చూచిన ఈనూత్న పరిణామం ప్రకారము స్థూల శరీరము నుండి ఉత్తమము వరకును ఒక్కటిగనె సర్వ శరీర స్వభావములను ప్రదర్శించుచు మన యొక్క సాధనసామాగ్రి అంతయూ ఏకాకారమైనట్లు చేయు ప్రతి కుండలిని యొక్కయు ఆత్మీయ నిర్మాణము ఏక పదార్థము మాత్రమేనని తెలియవచ్చును. ప్రస్తుతము ఇన్‌సియేషను అని పిలువబడు నూత్న జ్యోతిః కళిక ప్రవేశ ప్రయోజనము సృష్టిలోని ఈ నిన్ను పదార్థమునందు అనగా మానవుని స్థూలమునందు సత్యమును పరమమును, అగు పరమ పురుషునియొక్క అణు ప్రవేశముగా చెప్పవచ్చును. ఇనీషియేషన్ ప్రారంభనిమిషము నుండియు ఈనూత్నాంతః పూరణము పూర్ణముగా మన మనుకొనుచున్న ఈ పరిమిత స్వల్పావకాశములను మన ప్రతికార్యముల యందును మన నావరించియున్న అపారసముద్రాయమాణ అవకాశమున నిలిపి దానియొక్క పరిపూర్ణ స్వభావమును కల్పించుకొనునంతవరకును అయ్యది జరుగుచునే యుండును. ఈ నూత్న రుజు పరిణామమార్గమున సాధనయనగా ఒక విధమగు నూత్న పూరణమును నూత్న క్రియలకు తయారుచేయును, సాధనయన మాస్టరు గారి హస్తములయందు విభాగమునకు నిక్షిప్తములయినట్లును ప్రార్థనములని చెప్పబడు నియమిత పదములను కలిగియుండుటను ఇంతవరకు పొందదగినట్టియు తెలియదగనట్టియు ఉన్నతస్థితులకన్నికటికన్న మిన్నగా-శాశ్వతస్థితిని కలిగించు అభివృద్ధి మార్గమే ఆ మార్గమని నిరూపించవచ్చును.

వివరింపబోవు సూక్ష్మ కారణమువలన ఈయుద్యమము మానవజాతి యంతము నిశ్చయముగా దానిలోనికాకర్షింపబడును. కావున ప్రత్యేక ప్రచారము దీనికెంతమాత్రమును అవసరములేదు. ఇయ్యది పరమ పురుషుని కార్యము కావున మానవజాతి దీనికేర్పడియున్నది. మానవజాతికై ఇది ఏర్పడి యున్నది. ప్రస్తుతమున్న మానవుల యొక్క సర్వములగు లోటులును ఆ దివ్యసంకల్ప సమీపమున అల్పములు. ఒక పురాణ ప్రమాణగ్రంధము నిర్వచించినట్లు యముడుగూడ తన కష్టతమమగు పదవినుండి-ఇక నుండి దాని యావశ్యకత యుండదు కావున



విడిపడును.

మన మధ్యకు అసర్వస్వతంత్ర పరమ పురుషుడు వచ్చియున్నాడు. కావున అడిగిన ప్రతివ్యక్తికిని ఈ మార్గమున ఇనీషియేషన్ ప్రసాదింపబడును. ప్రాత మార్గములందు శిష్యుడగుటకు వలయు అర్హతలును, యోగ్యతలును యదార్థములు కావుకనుక పాటింపబడవు. స్థితి శాశ్వతము, అతి మహత్తర భావమున అందరును సమానముగా పూర్ణత్వమును పొందించుటయే ఈనూత్న వికాసమార్గము యొక్క ఆదర్శమని చెప్పవచ్చును, ప్రాత పద్ధతుల యందుగూడ మనమందఱమును సమానస్థితి యందున్న వారమే. ఏలన మనము యదార్థమునకు పూర్ణానుస్వారులము. కావున మనమిప్పుడును అందఱము సత్యులమే కనుక ఒక్కటియే ఉత్తమోత్తమ జీవియనుసంధాయకుడుగా మనము ఉత్తమోత్త మాదర్శము కొఱకు మనః పూర్వకముగా నావేదన పడుచున్నను అజాగ్రత్తగా నిందు ప్రవేశించిన కారణమున జీవితయాత్రను గడుపదగదని తలంపవలదు. వృక్షము తనయొక్క ఫలమువల్ల గుర్తింపబడు రీతిని ఈ వ్యాసభాగము శ్రీ మాస్టరుగారు అంగ్లమున చెప్పిన విషయములు వానిని Information for Enquirers అను పేర పి. నరసింహముగారు [illegible] ున వెలువరించిరి.

తెలుగునేత : నా వెంకటేశ్వరశాస్త్రి

## Involve అయితే in valve అయినట్లే.

సాధన సమయములో మనస్సు అనేక బాహ్య విషయములలో అనుసంధానమై ఏకాగ్రత కలుగనీయకపోవుట సహజముగా జరిగే విషయమే. మనము ఆ మనస్సు ఆలోచించు విషయములలో కలిసి (involve) పోయిన ఆ ఆలోచనలు కొనసాగుచునే ఉండును. అందువలన వాటిని అదుపు చేయవలయును అనిన మనము వాటిని గమనించాలి కానీ వాటితో involve కాకూడదు. అలా ఇన్‌వాల్వ్ అయితే అంతర్ జ్ఞాన అనుసంధానమున (in)కు valve పడినట్లే. మూతపడినట్లే. ఇది గమనించి సాధకులు సాధన సమయములో మనస్సు తో మమేకం అయి బాహ్యావిషయములతో ప్రమేయమును పెట్టుకొనరాదు. ఇలాంటి ప్రమేయమువలన పొందవలసిన అంతర్ జ్ఞాన అనుసందానము మూసివేయబడును.

# M.T.A.Letters

## Letter No : 9

12-30PM

Kumbhakonam

4.6.1910 (12.30 to 1.15 PM)

1/46/1 చికిత్స చేయుటకు, కొనసాగించుటకు, భాషాపరమైన వాక్యభాగములు లేక సంపూర్ణ వాక్యపదసముదాయముల క్రియావిధానగమనము (Process) ను సూక్ష్మాతిసూక్ష్మ భాగములలో పనిచేయు విధానమును శ్రద్ధతో, నిర్మల ఏకాగ్ర బుద్ధితో గమనించుచు, చింతనాశక్తితో ఇంగిత మెరిగి జ్ఞానమును పెంపొందించుకొనవలయును.

[జ్ఞానము = motion of truth = science

= truth in motion

Stand still empty = అజ్ఞానము

truth = empty in moton = motion of empty in a pocket

జ్ఞానము = truth in motion

= motion of empty in a pocket and the pocket as a whole in motion.

ఈ యోగప్రక్రియలో ఇవ్వబడిన ప్రతిపదము భావప్రేరణతో ఏర్పడినదియే. సృష్టికి మూలము భావమే. భావముతో పదసృష్టి, పదసముదాయముతో వాక్యము ఆ వాక్యమునకు అర్థసహిత భావము ఉన్నవి. సృష్టిలోని ప్రతికదలిక జ్ఞాన ఖండమే. ప్రతి జ్ఞానఖండము తన కదలిక ద్వారా జ్ఞానమును సంగ్రహించి కూడబెట్టుకొనును. (Store చేయును) ప్రతి పద అర్థము ప్రతి వాక్య అర్థము జ్ఞాన ఖండములు గ్రహించి అందునిక్షిప్తమైన భావమును క్రియారూపమున ప్రవేశపెట్టును. పద అర్థములు, వాక్య అర్థములు క్రియా సూచకములు. మాష్టరు గారు వాడినవి సూక్ష్మాతి సూక్ష్మమయిన Empty packets, Empty cells గా సూక్ష్మాతి సూక్ష భాగములలో



పనిచేయును. అవి పనిచేయు విధానమును తెలుసుకొనవలెనన్న ఏకాగ్రబుద్ధి అవసరము]

2/46/2 ఒకరు ఈ సాధనా క్రమమును పాటించవలయును అనుకుందాము.

అతను ఈ సాధనాక్రమమును పాటించి, ఇక్కడ ఇవ్వబడిన నిర్మాణ సూత్రములను ప్రయత్నించి, ఆ సూత్రములు తృప్తికరముగా పనిచేయునట్లుగా ప్రయత్నమును కొనసాగించిన అవి ఇతరులకు ఆనందమును సంతోషమును కలుగచేయునను మాట ఎంత సత్యమంటే, ఒకరాయిని పైకి విసిరిన ఆరాయి మరల భూమిని తాకుట ఎంత సత్యమో అంత సత్యము. ఇప్పటికి ఈ విషయము ఇంతవరకు అర్థమయిన చాలు.

3/47/1, మీ మనస్సు ఇలాంటి పోలికలు గల ఉదాహరణలతో నిండి ఉండుట వలన, ఆ ఉదాహరణలను తలచుకొనుచు మీరు రోజువారీగా ప్రాక్టీస్ నామములను ప్రాసెస్ చేయవలసినది. ట్రీట్‌మెంట్ విషయము ప్రస్తుతము ప్రక్కన పెట్టవలసినది.

4/47/2, అనుసరించవలసిన నిర్మాణ సూత్రములను అనుసరించి వాటి కారణ ఫలితములను మీడియమ్స్, మాష్టరు గారు ఇద్దరు, ఒక అవకాశముగా గ్రహించి మీ యొక్క dry attending powers ను మానవ రూపము యొక్క మహాపర నిర్వాణలోని ప్రాణ లెవెల్సును నింపి జన్మపరం పరగా గల wet process ను అధిగమించునట్లుగా తోడ్పడవలసినది.

Rod = a rod shaped body sensitive to light

[link rod = ఇది రూపము కాదు, అరూపము కాదు. వాటి మధ్య స్థితిగా గల ద్రవ్యరాశితో అమర్చబడిన అనుసంధాన ప్రక్రియకు ఉపకరించు సాధనము. ఇది నిండైన ద్రవ్యరాశి కలిగి కిరణము (light) నకు ప్రతి స్పందించ గల ఊచలాంటి ఆకారము గల అస్థిత్వము. దీని ద్వారా self unmanifested నుండి manifested self గా రూపాంతరము చెందు పరిస్థితికి చేర్చువాహకము. అది

unmanifested కు manifested levels కు తగులు కొనునట్లుగా చేసి అంటించి బిగించబడినది. అలాంటి link-rod ఏ రూపస్థితికి సంబంధించినది కాదు. అది ఊరు పేరు లేనటువంటిది. అది మానిఫెస్టెడ్‌లోని అన్ని స్థితులతో అనుసంధానము కాగల పరికరముగా ఏర్పరచబడినది. unmanifested లోని ప్రతి individual అస్థిత్వము ఈ link-rod ద్వారా తన సొంత epithelial ను గుర్తించి అనుసంధానమును పొందుట కొరకు ఏర్పరచ బడిన సాధనము. ఇది ఈ నూతన యోగములో ఏర్పరచబడిన మొదటి అంశం. (ఈ సాధనము ఎలాంటిదనగా ఒక Buzz bar లాంటిది. ఇది తన నుండి వివిధ రకముల శబ్దతరంగములను పంపి ఆ శబ్దతరంగములకు అనువైన వానిని కేకవేసి పిలుచు దానిలాగా, లేక ఒక రాడ్‌కు పవర్ సప్లయి ఇచ్చి వివిధ మోటార్లకు దాని నుండి పవర్‌ను విడుదల చేయు దానిలా పనిచేయును.

ఎపిథీలియల్ అనగా ఒక మానవుని మూలము లయిన కుండలిని లోని ఎటర్నల్ లెవెల్‌లోని ఇండివిడ్యువల్ యొక్క మూలము అయిన మినిమమ్ (Nucleoles) యొక్క అంశ. ఈ అంశ మినిమమ్ యొక్క అన్ని అంశల కన్న చాల ముతక స్థితి. ఇది, మినిమమ్ తనలోని మలినములను తన నుండి విడుదల చేయుటలో నిమగ్నమైయున్న అంశ. ఇది తన అంశల సముదాయములో అత్యంత అడుగుభాగమున ఉన్న అంశ. ఈ ముతక అంశ శుద్ధి అయిన కొలది పై లెవెల్స్‌లోని మలినము వచ్చి చేరుచుండును. ఈ ముతక అంశను శుద్ధి చేయుట ద్వారా దాని హయ్యర్ లెవెల్స్‌ను శుద్ధి చేసినట్లగును. అందువలననే పిరియాడిసిటీ ద్వారా (జన్మ పరంపరల ద్వారా) శుద్ధి చేయు కార్యక్రమము జరుగుచున్నది. ప్రతి జన్మ యందు ఈ ఎపిథీలియల్ తన బాహ్య ఆవరణను మార్చుకొనుచు తన ద్వారా అంతర్ ఆవరణను శుద్ధి చేసుకొనును. అంతర్ ఆవరణ జన్మ జన్మలకును ఒకటియే అదిమారదు. ఎపిథీలియల్ కూడా మారదు. ఎపిథీలియల్ ఇతర మలినములతో దేహమును ఏర్పరచుకొని మలిన విసర్జన ప్రతి జన్మయందును చేసుకొనుచుండును.

కానీ పైన చెప్పిన ఒక ఇండివిడ్యువల్ యొక్క ముతక అంశమాదిరి ఇండివిడ్యువల్



ముతక అంశలు చాలా ఉన్నవి. అవి (అన్నింటి మూలములు) ఎటర్నిటీని కోరుకొను చున్నవి. ఈ ముతక అంశలు కాస్మిక్ పరముగా చూచిన అతి సూక్ష్మ అస్థిత్వములు. ఈ అతి సూక్ష్మ అస్థిత్వములు సంయోగ సమీకరణముల వలన కాంతి, కాంతి వలన లెవెల్స్‌ను, ఆ లెవెల్స్‌లో తమ ముతక తనమును పరిధి వైపునకు నెట్టు 'breath out' 'ప్రిన్సిపుల్స్' ద్వారా ఒక కుండలినిని ఏర్పరచుకొని పరిణామ క్రమమును పొందుచున్నవి. అనగా పరిణామ క్రమములో ప్రతి ఎపిథీలియల్ ఇంకొక ఎపిథీలియల్‌తో సంయోగము చెంది చివరకు ఒక సామూహికత్వమును తెలియ చేయు ప్రతినిధులుగ కుండలినీలు ఏర్పడినవి.

Ep = epi = on or over

i = mentioning of one self

the = Referring to the particular person

li = lie = to be imprisoned

- al = as many as there are

epithelial = ఇండివిడ్యువల్ 'సెల్ఫ్' మీద ముసుగుగ ఉండి 'సెల్ఫ్' ను బందించి ఉన్నదాని అంశస్థితి

Epi-th = up on forming ordinal numbers from cardinal numbers greater than three

ela = the highest pitch of any thing

al = almost

Epithelial = All Shattered fragments forming as a unit according to the order of preference of their highest pitch of energy.

= మూలము నుండి వెలువడిన ఖండాంశలు వాటి వాటి శక్తి సామార్థ్యమునసరించి అన్నియు ఒక ఏకాంశగా అయిన స్థితి.

ulan = u = oo = union of unlike

lan = lane = a small division of air space

ulan = union of unlike small divising air space

= space లో ఉన్న అతి చిన్న ఖండాంశము తన కన్న భిన్న లక్షణ ఖండాంశముతో జతకట్టిన స్థితి.

Epithelial ulan = రెండు వేరు వేరు ఇండివిద్యువల్ ఖండాంశముల మిశ్రమాంశ.

సామూహికత్వమును తెలియ చేయు కుండలినీలు పరిణామక్రమమును పొందుచున్నవి. అనగా పరిణామక్రమములో ప్రతి ఎపిథీలియల్ ఇంకొక ఎపిథీలియల్ తో సంయోగము చెంది చివరకు ఒక సామూహికతత్వమును తెలియచేయు ప్రతినిధులుగా కుండలినీలు ఏర్పడినవి. అనగా ప్రతికుండలినీలో ఒక స్వతంత్ర ఇండివిద్యువల్ ఖండాంశ ఉన్నది. ఈ కుండలినీలు కాస్మిక్ ఫీల్డ్‌లో పరిణామ క్రమములో ఖనిజ, వృక్ష, జంతు, మానవ స్థితులుగా అనుభవమును పొంది 3 1/2 చుట్లుగా కుండలినీపై పొరలను ఏర్పరచుకొనినవి.

ఇప్పటివరకు మహర్షులచే మానవకుండలినీ పరిణామ క్రమమును పరిశీలించి ఆ కుండలినీకి మూలకారణమైన సంయోగ సమీకరణమైన కాంతి దేహములను పరిశీలించుట జరిగినది. ఆ కాంతి దేహములలో అతి నిర్మలమైన మహాపర నిర్వాణ దేహమును పొందుట ఆపైన అనంతశక్తిలో లీనమగుట అను అద్వైత సిద్ధాంతము వేదప్రోక్తముగ చెప్పబడినది.

మాష్టరు గారు కుండలినీనితొలచి, దానిని పరిశీలించిన మీదట అది Firely cells యొక్క సంయోగస్థితి అని, అవి mercury లక్షణము కలిగి ఒకటిగా కనిపించినను వాటిని ఒక సమూహముగా గుర్తించిరి. వాటి సూక్ష్మావస్థను పరిశీలించిన, అవి కొన్ని ఇండివిద్యువల్ యొక్క మూల అంశల సమూహముగా గుర్తించిరి.

ఈ ఇండివిద్యువల్ అవస్థలకు మూలము 'ఎపిథీలియల్' అని అది బ్రహ్మపురిలోని ఇండివిద్యువల్ యొక్క అత్యల్ప సామర్థ్య ముతక అంశ అని కనుగొనిరి. ఈ



ముతక అంశకు ప్రధాన కారణము అయిన ఆవరణను శుద్ధిచేసి ఒక పరిపూర్ణ, సత్య, నిత్యమైన స్థితికి చేర్చగల నిర్మాణ సూత్రములు ఆ ఆవరణలో కలవని ఆ ఆవరణను కాస్మిక్ లెవెల్‌లోని అంశకు అనుసంధానపరచిన, ప్రతి ఆవరణకు బ్రహ్మత్వము అనగా వెలితిలేని పరిశుద్ధ, పరిపూర్ణ, సత్య, నిత్య స్థితి లభించునని తెలుసుకొనిరి.

కాస్మిక్ ఫీల్డ్‌లో ప్రతి అస్తిత్వము అనేక అస్తిత్వముల సముదాయ సమీకరణములే. కానీ ఆ సమీకరణ అవస్థలో ఒక ప్రత్యేకమైన Un-manifested లోని individuality యొక్క అంశ అంతర్ భూతముగ దాగి ఉన్నది. ఆ అంతర్ భూతముగ దాగి వున్న అతి సూక్ష్మాంశకు, దాని ఆది స్థితులలో గల 'Truth' ను అనుసంధాన పరచగల 'link Rod' ను ఈ నూతన యోగము ఆవిష్కరించినది.




Unmanifested level లోని ఇండివిద్యువల్ యొక్క ముతక అంశ (మానవ రూపమూలము) ప్లానెటరీ ఫోర్సెస్ ద్వారా కుండలినీగ ప్రతి ష్ఠింపబడి మానవ దేహ నిర్మాణములో ముఖ్యభాగమై ఉన్నది. మానవ దేహము బయటకు ఒక రూపముగా కనబడినను, దాని అంతరాంతరములలో సూక్ష్మాతిసూక్ష్మముగా 100 లెవెల్స్ ఉండి ప్రతి లెవెల్‌లో దేహము ఉన్నది. ఆపైన మరియొక అంతస్తుగ ఇంకొక నిర్మాణ సూత్రములతో కూడిన ఆవరణ ఉన్నది. ఈ ఆవరణకు మెట్లుగ 100 లెవెల్స్ ఉన్నవి. ఈపై అంతస్తుకు ఇవి మెట్లు మాదిరి. ఈ మెట్లు గాగల అన్ని దేహములు ఒక తొట్టిలాంటి ఆవరణలో తేలియాడును. అనగా ఒక మానవ మూలము పరబ్రహ్మ ఆవరణ అనే మహా సముద్రములో గల ఒక పెద్ద తొట్టి. ప్రతి తొట్టి ఒక ఇండివిద్యువల్‌కు సంబంధించినది. అలాంటి పెద్ద తొట్టిలో ఇంకొక తొట్టి ఆ తోట్టిలో ఇంకొక తొట్టి, ఆవిధముగ తొట్టిలో తొట్టిగ 100 తొట్లతో ఉన్న మండలినిని మెత్తమును, ఒక మానవుడు అనవచ్చును. కాస్మాస్‌ను సూక్ష్మాతి

సూక్ష్మముగా 100 లెవెల్స్‌గా నిర్ణయించిన ప్రతి లెవెల్‌లో ఇండివిడ్యువల్‌కు సంబంధించిన తొట్టి (container) ఉండును.

కాస్మిక్ లెవెల్ లోని ప్రతి ఇండివిడ్యువల్ యొక్క తొట్టి cosmos కు సంబంధించిన 'మాంగీ' (mongee) యొక్క ప్రాణశక్తితో నిండి ఉంటుంది. ఈ ప్రాణశక్తి కాస్మోస్‌లో కొన్ని నిర్మాణ సూత్రముల ఆధారముగా నిర్మింపబడినదియే మానవ రూపము. ప్రతి ఇండివిడ్యువల్‌కు ఒక స్థూలదేహము, ఆపైన ఒక అంతస్థు, ఆపైన దాని మూలము అయిన ఎపిథీలియల్ ఉండును. ఆ ఎపిథీలియల్‌కు దాని Unmanifested levels కు అనుసంధానమై ఉండునటువంటిది ఈ 'link Rod'. (self epithelial కాస్మిక్ ఫీల్డ్‌లో కాస్మిక్ ప్రిన్స్‌పుల్స్ లో ఉన్న అభేద్యగోళము). ఈ 'link Rod' కుండలిని లోని దేహ నిర్మాణ స్థితులను తొలగించును. ఈ రాడ్ సొంత Unmanifested ను ఈ కుండలినీకి అనుసంధాన పరచగల వాహకము. ఆ విధముగా కుండలినీ సత్య పదార్థముతో అనుసంధానమై తనలోని భావావరణము పూర్ణముగానింపబడి అనగా బ్రహ్మమై, నిత్యమై, సత్యమై, అమృతమై, అమలమై ఆనందమయమై వర్ధిల్ల గలదు.]

5/47/3 : పైన పేర్కొన్న పెద్ద తొట్టి (Big container) అనే ఆవరణలోని ప్రాణము అనే నీటిలో ఘనీభవించిన (inner portion, the deepest portion) మిక్కిలి లోపలి భాగము (అందుకే దానిని మాష్టరుగారు deep అని కూడా అన్నారు) అయిన కుండలినిని, తొట్టి అనే container తో తేలియాడుచుండుట వలన దానిని Lotus (పద్మము, కమలము, తామర పువ్వు or water lily ) అని అన్నారు.

[inner lotus = సహస్రదళపద్మము

Dip = ప్రవేశించు ప్రదేశము అనగా తొట్టి

Deep = తొట్టి మధ్యలో వ్రేలాడు ప్రదేశము

dip - deep = dip నుండి deep వరకు]

కుండలిని అనేది స్థూలతలము (Physical level) లో ఘనీభవించి త్రొట్టిలో వ్రేలాడుచున్నటువంటిది. ఒక ఇండివిడ్యువల్ అనే తొట్టికి సంబంధించిన అంశ.



తొట్టిలోని నీరు (ప్రాణము) 100 లెవెల్స్‌గా ఉండి ప్రతి లెవెల్ సూక్ష్మాతిసూక్ష్మమైన పలుచని పొరతో వేరుపరచబడి ఉండును. ప్రతి లెవెల్‌లోను స్థూల కుండలినిగా ఆ లెవెల్‌లోని పదార్థము ఘనీభవించిఉండును.

ఆ తొట్టిలో Head Portion లో అనగా శీర్ష్య భాగమున మహాపర నిర్మాణ లో ఆ తొట్టిలోని ప్రాణము ఒక సూక్ష్మాంశగా, బీజ రూపముగా ఏర్పడి ఉండును. ప్రతి తొట్టి లోని ప్రాణపు అణువులు తొట్టి యందు తమ ప్రత్యేకతను చూపుచు బాహ్యమున ఏకత్వమును కనబరచును. కానీ ఒక పలుచని పొర తన ప్రత్యేకత్వమును చాటును. (ఒక జలాశయములో ఒక గుడ్డను రెండు అంచులు లాగి కట్టిన జలాశయమును రెండుభాగములుగ చేసినట్లుగ కనిపించినను ప్రవాహము అభేధ్యముగ సాగును, కానీ ఆగుడ్డ ఒక ఫిల్టర్ గా పనిచేయును. ఆ ఫిల్టర్ క్లాత్‌ను అబేధ్యము చేసిన రెండు భాగములు విడిపడును.) పొర పలుచగ నుండుటవలన తన ప్రత్యేకత్వమును చాటలేక, సామూహిక లక్షణములను ప్రకటించుచున్నది.

5/47/3 : పైన పేర్కొన్న పెద్ద తొట్టి అనే ఆవరణలోని ప్రాణము అనే నీటిలో ఘనీభవించిన (inner portion, the deepest portion) మిక్కిలిలోపలి భాగము తేలియాడు చుండుటవలన అది ఇతరుల దృష్టిలో ఒక కమలము మాదిగాఉండును. అది ఉన్న లెవెల్ లోని ప్రాణము యొక్క నిర్మాణ సూత్రములను గమనించి మీ ఇద్దరు వాటిని గ్రహించి మీ యొక్క ఉపయోగార్థము ప్రాణ అణువులను (కమలము చుట్టూ ఉండే నీటి అణువులను) ఉపయోగించవలసినది. పైన తెలిపిన 100 లెవెల్స్‌ను, ఆయా లెవెల్స్‌లోని నాడులను కలుపగలందులకు పై నుండి క్రింది వరకు ఆతొట్టి మధ్య భాగమున ఒక నాడి (Bone) కలదు. (మాష్టరు గారి ఇడ, పింగళ, సుషుమ్న నాడులను అన్నారు.) తొట్టి మధ్యన గల ఈనాడి (సుషుమ్న) ద్వారా పై లెవెల్స్‌లోని ప్రాణ అణువులను క్రింది లెవెల్స్ వరకు నెట్టగలయంత్రము కలదు. అనగా ప్రతి లెవెల్ శ్వాశించుచు దాని క్రింది లెవల్‌కు ఆ లెవెల్‌లోని ప్రాణ అణువులను నొక్కునట్లుగా చేయగల విధానము కలదు. పై లెవెల్‌లోని లోటస్ ద్వారా ఆ లెవెల్‌లోని

ప్రాణ అణువులను క్రింది లెవెల్‌కు చొచ్చునట్లుగా చేసి క్రింది లెవెల్‌లోని పోషక స్థితులను జీర్ణము అగునట్లుగా చేయుట జరుగును. అదేవిధముగా cosmos లోని ప్రతి లెవెల్‌లో తన జలాశయము (Reservior) లోని ప్రాణ అణువులను ప్రతి ఇండివిడ్యువల్ లెవెల్‌కు కూడా pump చేయగల విధానము కలదు. అదేవిధముగ ఒక ఇండివిడ్యువల్ జలాశయములోని ప్రాణ అణువులను కానీ, తన తొట్టిలోని ప్రాణఅణువులను కానీ pump చేయుమార్గము కలదు.

ఆ విషయములను సూక్ష్మముగ గ్రహించిన, ఇతరుల సుఖదుఃఖములను తాను పొందునట్లుగా చేయగల నిర్దిష్టమైన సమాచారములను గ్రహించవలసినది. ఈ విధమయిన స్థితులను ఘనీభవింపచేయు అనుసంధానములను, మీ సిస్టమ్‌లో ఏర్పరచి, ఆ సూత్రములను మీకు సాధన నిమిత్తం ఏర్పరచుబడినవి.

6/48/1 : అభివృద్ధి చెందుచున్న మీరు, మీ యొక్క విచక్షణాశక్తి, మీ యొక్క ఆధ్యాత్మిక ప్రమాణ పరికరములను నిలకడగా ఉంచుతనము, మీరు, మీ నిర్మాణ సూత్రములను మీ చికిత్సా విధానములను, మొదటగా తిరస్కరించుట, గిజగిజలాడి ఎగిరిపడుట, చివుక్కున లాగుకొనుట, మొదలగు పనులను చేసినను, తొంటియెముకకు అంతరముగా గల hook rod ను ఆనుకొని ఏర్పరచిన ప్రాణ ప్రవాహముల ద్వారా వ్యర్థ పదార్థములను (ప్రేగులో పనిచేయు విధముగా) నెట్టి వేసి ఫలితములను ఇవ్వగలరు.

7/49/1 : Flootsm = Floatism = నీటిని పంపుతనము = ప్రవాహమును తేలియాడునట్లుగా పంపు విధానము.

మీ యొక్క సంకల్పము ద్వారా ప్రాణశక్తిని నింపుతనము, యుద్ధములలో చిన్న చిన్న ఓడలు కలిసి ఎదుర్కొనిట్లుగా, సామూహిక, ప్రాణశక్తిని (కొంతమంది ద్వారా వచ్చు ప్రాణశక్తిని సంధానపరచి) ఒక రోగి 'సిస్టమ్' కు అను సంధాన పరచునట్లుగా చేసి, అది ఆ ప్రాణశక్తి ఆరోగి సిస్టమ్ మొత్తమునకు మూలము అయిన 'lence'



భాగమునకు తద్వారా ప్రవహించునట్లుగాను, ప్రతి లెవెల్‌లోని నేత్ర ఇంద్రియ పటలమును గ్రహించు ఏర్పాటు చేసి, చికిత్సా కార్యక్రమము చేయువానికి (op-erator) సూక్ష్మ దృష్టిని, రోగి (potient) యొక్క సూక్ష్మ స్థితులలో రూపుదిద్దుకొను సంకల్ప జనిత దృశ్య భాగములను వీక్షించుటకు అవకాశము కలిగినది. ఈ విధమున ప్రాణ ప్రవాహ నాడి ద్వారా (చికిత్సకుని నుండి రోగి వరకు ఏర్పరచిన అనుసంధాన ప్రక్రియ ద్వారా) చికిత్సకు అవసరమైన ప్రాణశక్తి అణువులను పేషంట్ యొక్క రూపస్థితులకు శీర్షభాగమైన MPN Level కు లేక అతని reservoir కు అప్పగించుట జరుగును.

Post box = Reservoir of the individual

= ఇండివిడ్యువల్ యొక్క జలాధారము (ప్రాణ స్థలము)

ఆ ప్రాణశక్తి పోస్టు బాక్స్ ద్వారా కుండలినికి, దాని ప్రతి స్పందన లేక అనుకంపనము ద్వారా దేహభాగములకు విడుదల చేయుట జరిగి చికిత్సకు ఉపయుక్తముగా చేయబడును.

ఈ చికిత్సా విధానములో చికిత్సకుని నుండి చికిత్స పొందువాని వరకు ప్రాణ ప్రవాహమును అనుమతించు నాడి కలదు. అది చికిత్స కుల సొంత లెవెల్స్ నుండి కాస్మిక్ జలాశయమునకు కాస్మిక్ జలాశయము నుండి ఇండివిడ్యువల్ జలాసయము (తొట్టి) లోని ఏదో ఒక భాగమునకు అనుసంధానమై ఉండుట వలన, మీరు దానిని పేషంట్ యొక్క సూక్ష్మ విభాగములను చూచుదృశ్యమార్గము (window) గా గ్రహించి సూక్ష్మ అవస్థలను మీరు మీ ఇంటిలోని వస్తువులను చూచినట్లుగా వీక్షించి చికిత్సకు ఉపయోగించుకొనవచ్చును.

8/50/1 : మీరు పైన చెప్పిన విధముగా చూడలేక పోవుటకు కారణము అదృశ్యమార్గము (the nerve), ముఖ్యనాడికి, దృశ్యనాడికి గల అనుసంధానము చెడిపోయి వుండవచ్చును. లేక దృశ్య తలము (Retina) మలినయుక్తమై ఉండి ఉ

ండవచ్చును. లేక చూచువాడు బాధ, అశూయ, తొందర, కోపము మొదలగు లక్షణములు కలిగి ఉండవచ్చును. ప్రశాంత చిత్తముతో దృష్టిని కేంద్రీకరించి, దృశ్యపటలము పరిశుభ్రముగా నున్న అంతర్ దృష్టి పొందవీలగును.

9/50/2 : పైన చెప్పిన కారణము కాక ఈ క్రింది కారణము కూడా వున్నది. ప్రాణ ప్రవాహమునకు అనుసంధానమైన తరువాత దానిని నియంత్రించుటకు నీ యొక్క కంటిచూపు నందు ప్రవాహమును ఆపు ద్వారము (Flood gate) ఏర్పాటు చేయబడినది. అది నీ అంతర్ దృష్టి కొరకు ఉద్దేశింపబడినది. ఆ 'ఫ్లడ్‌గేట్' అనే యంత్రము నీ సిష్టమ్ అనే చెట్టు యొక్క ప్రతి కొమ్మ అనే లెవెల్‌లోని (ముఖ్య ఆది కేంద్రమునకు శాఖాకేంద్రములుగా గల) Wheel of inner watch (తన చుట్టూ తాను తిరగాడుచు అంతర్ జ్ఞాన (గ్రాహ్య స్థితి) కి అనుసంధింపబడి ఉన్నది. ఆ అతంతర్ గ్రాహ్య స్థితి నీ అస్థిత్వమునకు వాహనమై ఉన్నది. అదియే, ఆ వాహనమే, నీ దేహమును నడుపుచున్నది. ఈ వాహనము నీ యొక్క పురోగమమునకు కారణమై కాలముతో ముడిపెట్టుకొని ఉండి, కాలగమనమును సూచించు చుండును. ఆ కాలములను కొలుచు గ్రహాది చలనము చే ఏర్పడిన కుండలిని, సూక్ష దశల నుండి వచ్చు అంతర్ ప్రవాహములను మరల సూక్ష్మ స్థితులకు మళ్లించి, ఆ సూక్ష్మ స్థితులను చికిత్సా విధానములో కలిగిన మార్పులను ప్రతి రోజు గమనించునట్లుగా చేయుట  జరుగును. జరుగును.

10/51/1 : మీ యొక్క సంకల్ప బలం ఊగిసలాడుచుండుట వలన మీ యొక్క అతి సున్నితమైన హృదయమున రోగి యొక్క చిహ్నములను ముద్రవేయుట రోగి యొక్క లక్షణములను తెలియచేయుట జరుగదు.

[Spring wheel of the heart : హృదయము చలా లోతైనది. హృదయం అనగా కేంద్రస్థితి. ఇది దాని ఉపరితల భాగములోని తన సొంత అస్థిత్వమును, (monad = అంశ) ను (wheel) త్రిప్పును. ఈ తిరిగెడు తనము కేంద్ర సామర్ధ్యముపై ఆధారపడి ఉండును. ఈ హృదయమునకు (evolution) తన [illegible] బయటకు నెట్టివేయు లక్షణము (involution) [illegible]



## పరిప్రశ్న

### అసంతృప్తి అనేది అందరికి తెలుసు. తృప్తి అనేది ఉంటుందా?

ఒక కోరిక, భావము నెరవేరుటనే తృప్తి అంటాము. కానీ కోరికలకు అంతులేదు, అందరికీ తెలుసు. మనస్సు ఎంత ఇష్టపడినను దానిని పొందుట అసాధ్యమైనను దానిని పొందిన వెంటనే మరల అసంతృప్తి దాని వెంటే ఉంటుంది. కోరిన దానిని అదే పనిగా భరించుట కూడా కష్టమే.

ఒక కోరిక లేక భావము మనలో కొంత వెలితిని సూచిస్తుంది. ఆ వెలితి పూరించగనే మరియొక వెలితి వస్తుంది. కోరిక లేక భావము యొక్క పుట్టుక మన అహంకార ఆత్మ యందు మాత్రమే. ఈ ఆత్మకు కోరిక లేక భావము ఒక ఆవరణగా మారును. ఆ భావము ఘనీభవించి రూపుతీసుకొనవలయునన్న అది ఆత్మఆవరణ లోని అన్ని డిగ్రీలను తన తనముతో నింపి ఘనీభవింపవలసి యున్నది.




అప్పుడు ఆత్మ ఆ భావ ప్రాప్తిని పొందును. ఈ భావముల వెలితికి మొదలు మన మూలము నందు కలదు. ఆమూలమున గల ఆది భావము వలన వెలితి వచ్చినది. ఆ భావము అనేక భావములను వెదజల్లుట వలననే ఈ రూప సంయోగ క్రియా విధానము జరుగుచున్నది. ఆ ఆది భావమును పూరించిన భావమూలము పోయి తద్వారా వచ్చిన వచ్చుచున్న భావావళికి అంతము ఏర్పడును.

ఆ మొదటి భావము ఏమిటి? అది ఏట్లా పూరించాలి. సృష్టికి ముందు పరబ్రహ్మము సంకల్పము లేక భావము వలన తనలోని అనేక కేంద్రముల ద్వారా అనేక భావములతో అనేక భావారణలను ప్రతిపాదించెను. ఆ భావ ఆవరణలను పూరించిన పరిపూర్ణ మానవ రూపములు ఏర్పడును. ఆ విధముగా ఏర్పడ్డ వెలితిని పూడ్చుటకు అవసరమైన నిర్మాణ సూత్రములను ప్రతి భావ వెలితి యందు ఆ పరబ్రహ్మమే ప్రవేశపెట్టెను.

ఆ ఆదిభావము, తద్వారా ఏర్పడిన నిర్మాణ సూత్రములు మరుగున బడి, వాటిని అనుసరించుకొని ఏర్పడిన భావావళి వలన ఏర్పడిన వెలితిని పూడ్చుటకొరకు ఈ జన్మపరంపర. అసలు వెలితిని పూడ్చుటకు భావావళి 'వెలితి' లను పూడ్చిన సరిపోదు. ఈ వెలితినిర్మూలన ప్రయత్నము ఇక్కడి నుండి కాక ఆది నుండి మొదలయిన భావావళి పరంపర ఆగి ఆది వెలితిని పూడ్చుట కుదురును.

ఇందులకు మాస్టరు గారు అవసరమయిన క్రమవిధానమును ప్రవేశపెట్టిరి. ఆ ప్రణాళికను వారు దగ్గిరుండి నెరవేర్చుటకు కంకణము కట్టుకొనిరి.

తృప్తి అంటే ఏమిటో అది ఎట్లా పొందాలో ఇక రాబోయే మన పత్రికలలో First Origin అనే article క్రింద వివరింపబడును.

## అనుభవము - విశ్లేషణ

అది రమణాశ్రమము. రమణ మహర్షి కొంతమంది శిష్యులతో కాలి బాటన వెళుతున్నారు. అప్పుడు ఒకరికి ముల్లు గ్రుచ్చుకొన్నది. బాధగా ఆగిపోయారు. అది గమనించి రమణ మహర్షి వాని వద్దకు వచ్చి వాని కాలిలోని ముల్లును తీసివేసినారు. మరల వారి ప్రయాణము కొనసాగింది.

కొంతసేపటికి రమణ మహర్షి గారికి ఒక ముల్లు గ్రుచ్చుకొన్నది. అది చూచి మొదటి ముల్లు గ్రుచ్చుకున్న ఆయన ముందుకు వచ్చి రమణ మహర్షి పాదములను పట్టుకొని ముల్లు తీయబోయారు. కానీ వారి రెండు పాదాలకు అన్నీ ముళ్ళే. రమణ మహర్షి ఏ 'ముల్లని తీస్తావు' అని ఆ గ్రుచ్చుకున్న ముల్లును నేలరాశి, తన ప్రయాణమును కొనసాగించారు.

తన శిష్యులలో ఒకరికి బాధ కలిగింది. అంటే ఆ బాధ తనదిగా భావించి భరించి అవతల వారికి ఉపశమనము కలిగించెదను. శిష్యులకు ఒక్కొక్కరికి ఒక్కొక్క బాధ అందరి బాధలు ఆయనవే. ఎవరి బాధ వారు భరించటమే కష్టమయితే అందరి బాధల ఒకరు భరించుట ఎంత కష్టము. కానీ వారు దానిని బాధ కష్టము అనుకొనరు. వారు వాటిని ధరించి, భరించి త్యజిస్తారు. వారు వాటిని త్యజించినపుడే అసలు బాధపడే వారికి రిలీఫ్.



## తక్కువేమి మనకు సి.వి.వి. ప్రక్క నుండు వరకు

నేను రోజూ నరసరావుపేట నుండి పిడుగురాళ్ళ వచ్చి వ్యాపారపు పనులు చేసుకొని రాత్రికి నర్సరావుపేట వెళ్లే వాడిని. ఒక రోజు సాయంత్రానికి బాగా జ్వరము వచ్చినది. చాలా బాధగా వున్నది. రాత్రి 8 గం॥ సమయంలో నర్సరావుపేట బస్సు ఎక్కాను. జ్వరము బాధతో ఉన్నాను. కొండమోడు రాకముందే బస్సు ఆపి టిక్కెట్లు కొట్టటం పూర్తి అయిన తరువాత బస్సు బయలుదేరింది. కొంత దూరము పోయిన తరువాత కండక్టర్ బస్సు ఆపి బస్సులో ఉన్నవారిని లెక్కించుకున్నాడు. అతనికి టిక్కెట్లు తేడాగా అనిపించింది. చెక్ చేస్తున్నాడు కానీ తేలలేదు. అతనికి లెక్క సరిపోలేదు. ప్రతి ప్రయాణీకుని దగ్గెరకు వచ్చి వాళ్ళ టిక్కెట్టు చెక్ చేస్తున్నాడు. నాదగ్గరకు వచ్చి టిక్కెట్టు చెక్ చేసి మీ ప్రక్కన కూర్చున్న పెద్దాయన ఏడి అని అడిగినాడు. ఈసీట్లో నొక్కడినే కూర్చున్నాను. అని జవాబుచెప్పాను. అప్పటికి అతనికి లెక్కసరిపోయినది. బస్సు బయలు దేరింది.

నా ప్రక్కన ఉన్నట్టుగా కనబడిన ఆయన నాకు కనబడలేదు. ఆ కండక్టరు అదృష్టము అతనికి మాగురువు గారి దివ్య రూపము కనబడినది. కానీ ఆ విధముగా చూచిన వానికి ఒక మహానుభావుని చూచిన తృప్తి లేదు. కానీ నా అనారోగ్య స్థితిలో నా ప్రక్కన మా గురువు గారు ఉండి నా రక్షణ బాధ్యతను ప్రేమతో స్వీకరించినట్లుగా ధృవపడిన ఈ ఇన్సిడెంట్ నాకు చాలా సంతోషమును కనబరిచి నా విశ్వాశమును ద్విగుణీకృతము చేసినది. దీనిని బట్టి నా physical master కు etheric field లో ఇంకొక తన రూపమును ఘనీభవింపచేయు మరియు కరిగింపచచేయు స్థితి ఏర్పడిన దని తెలియుచున్నది.

- జె. నారాయణమూర్తి.

# Glosary

## WORKING

ఈ యోగమును మాస్టరు గారు ప్రాక్టికల్ యోగము అన్నారు. సాధకులు గత జన్మలలో ఏన్నో యోగములను అనుసరించి వాటి ఫలితముల కొరకు తపించి కొంతమంది పొంది, కొంత మంది పొందక పోవచ్చును. గతములో పొందవలసిన అనుభవములు ఛాయమాత్రముగ ఇక్కడ అనుభవమునకు వచ్చును. అందరు సాధకులు అలాంటి అనుభవములను పొందుచుండుట యదార్థమే.

ఈ యోగము సాధకులచే 100 సం॥ల నుండి అనుసరింపబడుచున్నది. ప్రతి సాధకుడు. ఈ యోగమును సాధన చేయుటకు మెదలిడిన మొదటి రోజు నుండి ప్రతిరోజూ ఎంతోకొంత అనుభవమును తప్పక పొందును. తనలో ఏదో చెప్పనలవికాని కొంత క్రియా విధానము జరుగుచున్నట్లు ప్రతి వారు గమనించెదరు.

ఈ యోగ సాధనలో life activity పై లెవెల్ నుండి అనగా సూక్ష్మస్థితుల నుండి గా సర్ లెవెల్స్‌కు లేక పొటెన్షియల్ స్టేట్ నుండి kinetic state కు దిగి పనిచేయుచున్న ఒక రకమైన క్రియావిధానమును గమనించెదరు. దీనినే మన యోగ పరిబాషలో 'వర్కింగ్' అంటారు.

సాధన సమయమున system లోని వివిధ లెవెల్స్‌లో గల sky (అంతఃకరణము) లోనికి ఆస్థితి కంటే ఉన్నత స్థితిలోని sky యొక్క force పనిచేసి ఆ లెవెల్ లోని sky ని Higher level sky గా మార్చుటకు Higher level అక్కడి ఉనికితో సంయోగవియోగ సూత్రములను అమలు జరిపి ఆస్థితిని ఉన్నతి స్థితికి సమానముగా చేసి ఆ రెండు స్థితులను వేరుపరచు division walls ను bore చేసి లేకుండా చేయును.

"Dinet lime bores divisions"

అనే సూత్రము పనిచేయును.

అనగా మన సిస్టమ్‌లొ గల వర్టికల్ లెవెల్స్ కుగల మధ్య అంతరములను డైరెక్ట్ ప్రాణా తొలచి వాటిని తొలగించును. అదేవిధముగ హారిజాంటల్ లెవెల్స్‌లో గల 360 డిగ్రీల విభాగములను తొలచి విభాగములుగా చేయగలిగిన అడ్డుగోడలను



లేకుండాచేసి ఏకావరణగ చేయును.

ఆవధముగాక్రింది లెవెల్ ను తనకంటే Higher level గా తీర్చిదిద్దును. మన యోగము పై నుండి క్రిందికి పనిచేయును.

తన Higher level కు గల penetration power క్రింది లెవెల్ పొందగలుగుచున్నది.

క్రింది లెవెల్ లోని అన్ని రకములుగ నున్న ద్రవ్యరాశి స్థితులను విడగొట్టి (solve does) గాని, ప్రక్కలకు నెట్టిగాని, అవిరి అగునట్లుగా చేసి గాని, క్రింది లెవెల్‌ను పై లెవెల్‌తో సమానముగా చేయును. ఈ విధమైన క్రమ విధానమును వర్కింగ్ అంటారు.

concentric levels లోని అన్ని లెవెల్స్‌ను ఈ విధముగా తన క్రియా విధానముతో ఏక కేంద్ర system గా మార్పుచేయును.

మన సిస్టమ్ లో హయ్యర్ లెవెల్ ఫోర్స్ తనకు వచ్చిన ఆజ్ఞ ప్రకారము తనకంటే క్రింది లెవెల్స్ లోని ఏ లెవెల్ లో అయినా పనిచేయగల సామర్థ్యము కలిగి ఉంటుంది. అది ఏమిపనిచేసినది తెలియక పోయినా, ఏదోకొంత క్రియావిధానము జరుగుచున్నదని మనము సాధన సమయములో గ్రహిస్తాము.

మాస్టరుగారి నామముల ద్వారా మన సిస్టమ్ లోని ప్రతి అణువు(ప్రతి అణువు జ్ఞాన కణికయే) ఆజ్ఞలను గ్రహించి వాటి ప్రకారము పనిచేయును.

**M. Adjustment course** november 1st working

No.5: Working fit up saddle the sky.

Higher model improve the sky

పై నామము ప్రకారము Higher level ను ధరించి భరించుటకు కావలసిన saddle (వాహక ముసుగు) ను working process ద్వారా lower level యొక్క sky కి fit up చేయుటకు అవసరమైన విధానమును అనుసరించుట జరుగును.

Higher level లోని higher model (హయ్యర్ లెవెల్ లో ఉన్న ఆత్మ) యొక్క మొనాడ్ (క్రింది లెవెల్ లో) అన్ని స్థితులను ఉన్నతీకరించుట జరుగును.

**M.Ad. Course**

No.9th Working

No.2 : "Working working guard fitting higher millions featers sky."

మన system లో వర్కింగ్ మొదలు అయినచో అది జరుగుచున్న లెవెల్ కంటే హయ్యర్ లెవెల్ యొక్క వర్కింగ్ ఇక్కడ జరుగుచున్నట్లుగా భావించాలి. ఆ వర్కింగ్ ద్వారా హయ్యర్ లెవెల్‌లోని క్రియావిధానములను క్రింది లెవెల్‌లో జొరబడునట్లుగా చేసి, వర్కింగ్ జరుగునట్లుగా చేసి, ఆ వర్కింగ్ జరుగుటకు అవసరమైన రక్షణను, అది పనిచేయుచున్న లెవెల్‌కు అందిస్తూ తనపనిని అది చేసుకుంటూ పోగలందులకు మాస్టరుగారు అందించిన పద్ధతి.

మిలియన్స్ గ్రేడ్ పై విధముగా పనిచేయుచున్నది అని ఈ నామము వలన తెలియుచున్నది.

మన యోగ విధానము నందు ఒకరు names ను రిపీట్ (Repeat) చేస్తారు. మిగిలిన వారు వాటిని మనస్సులోనే ఉచ్చరిస్తారు. రిపీట్ చేసేవారు మొదట తనకు origin కు మధ్యన అంతరము లేదను భావన చేసి physical గా consciousగా ఉండి names కు చదువుదురు. ఆ విధముగా చదివినందువలన శబ్దతరంగములు తన యొక్క ఆరిజిన్ స్థితికి చేరి, అక్కడ Onomotopea గా మారి మిగిలిన సాధకుల ఆరిజన్ స్థితులను ప్రకంపింప చేయును. అందువలన వారిలో ఆ శబ్ద తరంగములు పనిచేయును. ఆ ప్రకంపనలు ఇవ్వవలసిన వర్కింగ్‌ను వారి వారి system లలో కలుగ చేయును. ఇక్కడ గమనించవలసిన విషయము-నేమ్స్ రిపీట్ చేసే వారు గాని వినేవారు గాని giddiness లో ఉండరాదు. ఉన్నచో ఆక్రియావిధానము ఆగిపోవును. అనగా వారు తట్టుకొనలేక పోవుచున్నారని తెలుసుకొనవలయును. ఒక ట్యూనింగ్ ఫోర్క్ నుండి వెలువడు శబ్ద తరంగములు ఇంకొక ట్యూనింగ్ ఫోర్క్‌ను చలింపచేసినట్లుగా సాధకుల ఆరిజిన్ లెవెల్‌లో లోని స్థితులను ప్రకంపింపచేసి దాని ఫలితమును క్రింది లెవెల్‌లో జరుగునట్లుగా చేయుట ఈ యోగ విధానము. చాల వినూత్నమైనది. ఖచ్చితమైనది. స్థూల ప్రజ్ఞకు అవగాహన తనలో తను గమనించునది వర్కింగే. మనము ఈ వర్కింగ్ నుగమనించిన ఒక్కరు చేయునప్పుడు ఒకరకముగను, గ్రూపులో చేయునప్పుడు ఎక్కువ ఫోర్సుతోను, భార్యా భర్తలు కలిసి చేసుకొనునప్పుడు ఒక విధముగను గ్రూపులో చేసుకొన్నపుడు ఒక విధముగను వుండును. తేడాను గమనించగలరు.



## సాధన - లక్ష్యము

మోక్షము లక్ష్యముగ చేయువానిని సాధకుడు అంటారు. సాధకుడు శక్తికొలది త్రికరణశుద్ధిగ అనగా మనోవాక్కాయము ల తనహృదయమునుండి తన ఇంద్రియములను,బుద్ధిని సాధనయందు కేంద్రీకరించి ఆంతరంగిక కృషిని సత్యాన్వేషణ కొరకు కొనసాగింపవలయును. ప్రయత్నించు వారినే భగవంతుడు అనుగ్రహించును అని సంపూర్ణముగ విశ్వసింపుము. సాధన హృదయపూర్వకముగ చేయుచున్నను చిత్తము విషయములవైపు మళ్ళు చున్నను ఆధ్యాత్మిక సాధనలవలన చిత్తవిహారము క్రమముగ తగ్గుననియు, ఈనాడుకాకున్న మరియొకనాటికైన చిత్తసంచారము తగ్గిపోవుననియు, యోగాభ్యాసమువలననే చిత్తచాంచల్యము ఉడుగుననియు గ్రహించి సాధన చేయవలయును.

విసుగులేక చేసినపనినే మరల మరల చేయుచు ఉత్సాహముతో శ్రద్ధతో ఆహారములను, స్వీకరించుచు, పానీయములను త్రాగుచూ, సుఖముల ననుభవించుచు, భౌతిక కార్యములను చర్విత చర్వణముగ చేయుచున్నాము. కానీ ఇంకెంతకాలము భుజింపవలయునో సుఖములను అనుభవించవలయునో అని అనుకొనుటలేదు. ఇది విచిత్రము. విత్తనము వేయగనే పండు వచ్చునా? నీప్రయత్నమునకు లోపము లేకుండా ఓపికతో ఫలితముకొరకు వేచిచూడవలయును. ఉద్రేకమును చెందుటయు, త్వరగాఫలము సిద్ధింపకున్న నిరుత్సాహముచెందుటయు, ప్రయత్నమునకు స్వస్తి చెప్పుటయు సాధకునకు పనికిరావు.

ఆధ్యాత్మిక సాధన నీయందు దివ్యముగ విచిత్రముగ పనిచేయుచు నీకు మాస్టరుగారు నీ ప్రాకృత దేహమునకు ఇబ్బంది కలుగకుండగ నీకు అవసరమైన విధముగ నీవు తట్టుకొను విధముగ నీలోని అంతరావరణను క్రమవికాశముతో ఉన్నతీకరించెదరు.

## పరిచయము



శ్రీరాజశేఖరుని కృష్ణమూర్తి

శ్రీరాజశేఖరుని కృష్ణమూర్తి  గారి గురించి కొన్ని పరిచయ వాక్యములు. వీరు పిడుగురాళ్ళ పంతులుగారి వద్ద చేరిన ముఖ్య సాధకులలో ఒకరు. 1996 నుండి 2010 ఆగష్టు వరకు పిడుగురాళ్ళ యోగా స్కూలును నడిపిరి. ప్రస్తుతము శరీరము సహకరించకపోవుట వలన, హైదరాబాద్ నుండి పిడుగు రాళ్ళ వచ్చి యోగా స్కూల్ భాద్యతలు నిర్వహించుట కష్టముగ నుండుట వలన వారి కడకు వచ్చిన సాధక మిత్రులకు సలహా సహకారము లను అందించుచున్నారు.

వీరి స్వగ్రామము పిడుగురాళ్ళకు దగ్గిరగాగల "మోర్జంపాడు. వీరి చిన్నతనములో 1936 లో వీరికి సన్నిపాత జ్వరము వచ్చి ప్రాణాపాయ స్థితిలో ఉన్న రోజులలో వీరి గ్రామమునకు ఒంగోలు మాస్టరుగారు వచ్చిరి. వీరి పెత్తల్లి అక్కిరాజు వెంకట్రావమ్మ గారు (ఒంగోలు మాస్టరుగారి శిష్యురాలు) యం.యన్. గారికి బాలుని చూపించి పరిస్థితి వివరించగా ఫరవాలేదులే అని అన్నారుట. వారి ఆశీర్వాద బలముతోనే వీరికి స్వస్థత చేకూరినదని సంతోషపడిరి.

వీరి బంధువులు చాలామంది యోగములో చేరినవారగుట వలన, పిడుగురాళ్ళ పంతులుగారి తండ్రి ఆదినారాయణగారు ఉద్యోగ రీత్యా వీరి గ్రామమునకు వచ్చినప్పుడల్లా వీరి ఇంట్లో బస చేయుట, ఆసమయములో యోగవిషయములు చర్చించుట, వాటిని వీరు చిన్నతనము నుండి వినుటవలన, వీరి ఇంటిలోనే ముగ్గురు ప్రతి రోజు యోగము చేసుకొనుటవలన, ఒంగోలు మాస్టరుగారి ఆశీర్వాదము వలన వీరి దృష్టి చిన్నతనముననే యోగముపై మళ్ళినది.

వీరు గురజాలలో చదువుకునేరోజులలో కుంభకోణం మదర్ గురజాల వచ్చినప్పుడు వారి అమ్మగారి ప్రోద్బలముతో మదర్‌ను చూడటం జరిగింది.



వీరికి చిన్నతనంలో జబ్బుచేసినది. ఆ గ్రామములో వైద్యుని వల్ల నయము కాలేదు. అప్పుడు చింతపల్లి జగన్నాధరావుగారు ట్రీట్‌మెంట్ ఇచ్చి నయముచేసినారు. పైవిషయములవలన వీరికి యోగములో చేరవలయుననెడి కోర్కె కలిగినది.

1945-47 ఏప్రియల్ లో 23వ తేదీన ఇంటర్ పరీక్షలు వ్రాసి మోర్జంపాడు వెళుతూ పిడుగురాళ్ళ యోగాస్కూల్‌కు వెళ్ళి పంతులుగారిని కలిసి యోగంలో చేరేవిషయం అడుగగా వారు వీరి స్వవిషయములను అడిగి తెలుసుకొని "నీవు పిల్లవాడివి, విద్యార్థివి, ఆర్థిక స్వాతంత్ర్యములేనివాడివి, వివాహము కానివాడివి, ఇప్పుడు తొందరేమున్నది" అని అన్నారు. రెండు నిముషములు అయినతరువాత 'సరే రేపు ఉదయము రా' అని అన్నారు. మరుసటి రోజు వీరు వెళ్ళటం యోగ ఇనిసియేషన్ ఇవ్వటం జరిగింది.

వీరికి యోగ దీక్షాస్వీకార సమయమున ఆపాదమస్తకము శరీరములో విద్యుత్ ప్రవాహము అయినట్లు, ప్రకంపనలు తీవ్రతులు అరగంటకు క్రమముగా తగ్గిన సమయములో నమస్కారము చేసుకొనమని చెప్పారు. ఆ రోజుననే Information to the inquirers అనే PN గారి వ్యాసమును ఇచ్చి చదివి అర్థము చేసుకొనుమనిరి.

తరువాత ప్రార్థనలు చాలా వరకు వారి గురువు గారే వ్రాసి ఇచ్చేవారు. వాటిని శ్రద్ధతో చేసుకొనెడివారు. యోగా ప్రాక్టీస్‌లు వర్కింగ్‌ల గురించి, మాస్టర్ వర్కింగ్ గురించి వచ్చిన అనుభవములను డైరీలో వ్రాసి గురువు గారికి చూపించెడివారు. గురువు గారిని కలిసి వెళ్లినప్పుడల్లా కొద్ది రోజులు వర్కింగ్ తీవ్రముగా ఉండెడిది.

వారికి జరిగే ప్రతి విషయములో మాస్టరు గారి ప్రవేయము ఉన్నట్లుగా అనుభవములు వచ్చెడివి. 1950-51వ సం॥లు పిడుగురాళ్ళ హైస్కూలులో తాత్కాలికంగా ఒక సంవత్సరము టీచరుగా పనిచేసిరి. ఆ రోజులలో వారికి వారి గురువు గారితో కలిసిమెలిసి ఉండే భాగ్యము కలిగినది.

పిడుగురాళ్ళ పంతులుగారు వీరిని సంభోదిస్తూ "కృష్ణా! నా హృదయంలో నీకు అతిసున్నితమైన చోటు ఉన్నది". అని అన్నారట.

(The Softest-corner of my heart is yours")

వారి ఆశీర్వాద బలముతో వీరు ఆ తరువాత కాలములో పిడుగురాళ్ళ యోగా స్కూల్‌ను నడుపుట జరిగినది.

వీరు తమ వద్ద చేరిన శిష్యులను శ్రద్ధతో, ప్రేమతో వారికి కావలసిన సాధనా విషయములను అందిచెడివారు. సాధకమిత్రుల కొరకు శ్రమపడియైనను సహకరించెదరు. వీరుచాలా లోటస్ కాంగ్రిగేషన్స్‌లో పాల్గొని కోర్సులను చేయించిరి. ప్రస్తుతము శారీరక ఇబ్బందులవలన పాల్గొన లేక పోవుచున్నారు. అయినను లోటస్ కాంగ్రిగేషన్స్ కమిటీ వీరి సలహాలను తీసుకొనుచునే వున్నారు.

వీరు మాస్టర్ యం.బి.ఎస్. అను పుస్తకమును వారి గురువుగారి గురించి వ్రాసిరి. అది యోగ సాధకులందరకు యోగ మార్గదర్శక గ్రంధం. ఆ గ్రంధమును భగవద్గీత మాదిరిగా పవిత్ర గ్రంధముగా సాధకులు చదువుకొనెదరు.

మాస్టర్ యం.బి.యస్. శతాబ్దిస్మారికను కూడా వీరే కూర్చిరి. ప్రస్తుతము అక్కిరాజు విద్యారణ్యులు గారు వ్రాసిన మాస్టర్ ఎం.ఎస్.గారి జీవిత చరిత్ర అను గ్రంధమును అచ్చొంత్తించుటకు వీలుగ దానిని తీర్చిదిద్దిరి. అది కొద్దిరోజులలో విడుదల కాగలదు.

వీరు మాస్టరు గారి లిటరేచర్‌ను బాగుగా అవగాహన చేసుకొని అందలి సూక్ష్మములను మనయోగాజర్నలు ద్వారా సాధకులకు అందించిరి.

ప్రస్తుతము మన యోగవిషయములలో ఎవరు ఏమి సలహా కావలయునన్నను వీరిని అడిగి తెలుసుకొనుట జరుగుచున్నది. వారు అందరిని ఆప్యాయముగా ఆదరించి వారి వారి సమస్యలకు పరిష్కారములను సూచించున్నారు. ఆ విధముగా వారు యోగసర్వీస్ చేయుచున్నారు. అది వారికి ఆనందదాయకము.



వీరి వద్ద కూర్చొని ప్రాక్టీస్ చేసుకుంటున్న వారికి వర్కింగ్ తీవ్రంగా కనబడుతుంది. వీరు అవసరమనుకున్న వారికి ట్రీట్‌మెంట్ చేస్తే వారికి రిలీఫ్ కలుగుట అనుభవమే.

వీరి వద్ద యోగంలో చేరిన వారికి వారి పేర్లతో సహా గుర్తుంచుకొనుట ప్రతి రోజు వారిని తలచుకుంటూ యోగా వర్కును డిస్ట్రిబ్యూట్ చేయుట వలన వీరికి వారి శిష్యుల పేర్లు అన్నీ గుర్తే. అంతమందిని గుర్తుంచుకొనుట సంవత్సరమునకు రెండు మూడు సార్లు చూచిన మాత్రముననే ఎట్లా కుదురుతుందో? ఇది వారు తన శిష్యులతో పెట్టుకున్న ఎటాచ్‌మెంట్‌కు నిదర్శనము.

తనదెగ్గరకు వచ్చిన ప్రతి సాధకుని ఆప్యాయముగ పలకరించుట, నిగర్వముగా వారితో వ్యవహరించుట, యోగపరమైన అన్ని విషయములు మాస్టరు గారు తన నుండి చేసుకుపోతారు అనే విశ్వాశం, వీరి నిరాడంబరతకు నిదర్శనం.

వీరు యోగ థియరీని అందరకు అర్ధమగునట్లుగ చెప్పుటలో వారు చూపు శ్రద్ద గమనించిన వారి ఔన్నత్వము తెలియును.

వారికి గల సమయపాలన, శ్రద్ధ, మాస్టరు గారి యందు వారి అణకువ, కర్తవ్యదీక్ష మొదలగు సాధక లక్షణములు ఇతరులకు అనుసరణీయము.

ఒకసారి వీరు ఒక సాధకునికి ట్రీట్ చేస్తూ ఉంటే వారికి లోపల నుండి "భయపడ వద్దు కర్తవ్యం నాపైన పెట్టావు కదా! నా గార్డింగ్ ప్రొటెక్షన్ నీకుంటుంది". అని భరోస ఇచ్చారుట.

అందరు సాధకులు చేయవలసినది ఇదే. ఈ యోగములో ఎవరూ కర్తలు కారు. అందరి కర్తవ్యములకు కర్త ఆయనే.

ఈ కొద్దిపాటి పరిచయము వ్యాకములు దివిటీతో సూర్యుని చూచినట్లుగ నుండును.

ఇవి మా తృప్తి కొరకు వ్రాసిన కొన్ని వాక్యములు మాత్రమే.

## సమాచారము

### 2011 డిసెంబర్ కాల్ కాన్ఫరెన్స్- పిడుగురాళ్ళ యోగా స్కూల్

శ్రీమతి మారెళ్ళ విజయభారతి గారి ఆహ్వానముతో వివిధప్రాంతములనుండి పిడుగురాళ్ళ యోగా స్కూల్‌కు విచ్చేసి, యోగాస్కూలులో 2011 డిసెంబర్ కాన్ఫరెన్స్ 28వ తేదీ సాయంత్రం నుండి 1-1-2012 వరకు ఉత్సాహముగ సాధకులు పాల్గొని ప్రాక్టీస్ చేయుట జరిగినది. ఈ సందర్భముగా కొన్ని టెంపరరీ ఎడ్జస్ట్‌మెంట్స్, మాస్టర్స్ ఎడ్జస్ట్‌మెంట్స్ కోర్స్ నుండి కొన్ని నామములు, 18 జాగరాస్ కోర్స్, సాధకులకు మానసిక ప్రశాంతత కొరకు, శారీరక బాధల నివారణ కొరకు, ఆధ్యాత్మిక ఉన్నతి కొరకు వివిధనామములను చేయుట జరిగినది. 31వ తారీఖున లండన్ నుండి విచ్చేసిన శ్రీనివాసరెడ్డి గారు సాధకులందరకు కమలా ఫలములను పంచుట జరిగునది. శ్రీ జానపాటి నారాయణమూర్తి గారు కమలా పండును వలుచుచు ఆ పండునందు వివిధ అంశముల సృష్టి క్రియా విధానమును, పిల్లర్, ఎలక్ట్రిక్, పోల్స్, డెలికేట్ మొదలగు విషయములను వివరించిరి. ఆవివరములను రాబోవు పత్రికలో ప్రకటించగలము.

31వ తారీకు నూతన సంవత్సర ఆహ్వానము, న్యూఇయర్ రెగ్యులేషన్ నేమ్‌లను, నూతన సంవత్సరములో మానవులందరు మాస్టరుగారి అనుగ్రహమువలన సుఖ సంతోషములతో వర్ధిల్లాలి అనే సంకల్పపూర్వక నామమును రాత్రి 12 గం॥ నుండి 12-25 వరకు చేయుట జరిగినది. సాధకులు వివిధప్రాంతములనుండి విచ్చేసి, పిడుగురాళ్ళలోని సాధకమిత్రులతో కలిసి ఆనంద ఉత్సాహములతో పాల్గొని యోగానుభవమును పొంది, అనుభూతులను ఒకరికొకరు పంచుకొని, తృప్తిని పొందిరి. సుమారు 80 మంది సాధకులు సమావేశములలో పాల్గొని నిర్వాహకులకు ఆనందమును, ఉత్సాహమును కలుగచేసిరి.

సెక్రటరి,
**సత్యయోగ సాధకమండలి**
పిడుగురాళ్ళ.



NOTE ON MASTER C.V.V. CENTRAL LOTUS CONGREGATION COMMITTEE M
HELD ON 22-01-2012 AT GUNTUR

CENTRAL COMMITTEE MEETING WAS HELD AT 13/6,ARUNDALPET, MASTER C
Yoga Friends Society premises at 9:30 am. at Guntur.26 exclusively central committee memb
taking into consideration the opinions of members individually.

DISCUSSIONS TOOK PLACE ON THE FOLLOWING ISSUES:

1.Trust registration and resolutions ,aims, membership rules/restrictions.
2.Different Committees in the Central Lotus Committee to coordinate Lotus Congregations to
members and the line.
3.Committees formed and members so far are:
1.Programme/Reception committee
Sarvasri
a] Yoganandam b]P.Purushottam c]YNS Chaudhary d]N.V.Lakshmi e]K.Lakshmi
2.Catering/Food Committee
a]Ravi Kumar b]Siva Murthy
3.Courses/Practice Committee
a]Karuknakar b]M.RammohanRao c]M.Raja Rao d]K.Lakshmi
4.Enhance membership-RS.5000+10%every year and to continue for minimum 3 years. Li
Next Lotus Congregation {13th}for the year 2012 is decided to be held at KARIMNAGAR
unit--To oversee the coming Lotus Congregation arrangements, the next Central Committee

I t was further decided that--

1.Lotus membership contribution must be sent 2 months before Lotus or by Master's Birthd
2A permanent fund to meet unforeseen expenditure,Pand T etc.Committee members lodgi
be borne by committee.
3. Model formats/ model prgaramme/ standard press note for implementation.
4.Trust to be formed and registered with minimum 7 members.
5.Powers to fix venue,programme, entry etc.
6.Trust bye-laws,management, founders, executive trustees with individual functions etc.

It is decided to coordinate and register the body for smooth functioning in a time bound prog
16TH and17TH OCTOBER 2012.

RSP SASTRY
SECRETARY
CENTRAL LOTUS